కర్నూలు । నంద్యాల
వార్త
16 నవంబర్ 2025 ఆదివారం పేజీలు 4

# భక్తులతో కళకళలాడిన.. మహానంది పుణ్యక్షేత్రం





**మహానంది, నవంబరు 15, ప్రభాతవార్త:** మహానంది పుణ్యక్షేత్రం భక్తులతో రద్దీతో కళకళలాడింది. కార్తీక శనివారం, ఏకాదశి, వీకెండ్ కావడంతో వివిధ ప్రాంతాల నుండి అధిక సంఖ్యలో భక్తులు మహినందికి తరలివచ్చారు. స్థానికకోనేరుల్లో పుణ్యస్నానాలు అచరించి శ్రీకామేశ్వరీసహిత మహానందీశ్వరస్వామిని దర్శించుకొని అభిషేకాలు, పూజలు నిర్వహించారు. ధ్వజస్థంబం నందిస్థూపం, నాగుల కట్టఆలయ ప్రాంగణాల్లో భక్తిశ్రద్దలతో భక్తులు కార్తీకదీపాలు వెలిగిస్తున్నారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు స్వామి, అమ్మవార్ల దర్శనం నిర్విరామంగా భక్తుల రద్దీ కొనసాగింది. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఈవో ఎన్ శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో దేవస్థానం అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టారు.

## పరిశుభ్రమైన సమాజంతో..
# ఆరోగ్యవంతమైన.. భవిష్యత్..!

- : వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు సమాజ పరిశుభ్రత కూడా తప్పనిసరి ..
- : ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి నీటి వనరులను సంరక్షించాలి..
- : సహజ వ్యవసాయాన్ని ప్రోత్సహించి మట్టిని రక్షించాలి





**కర్నూలు, నవంబర్ 15, ప్రభాతవార్త :** పరిశుభ్రమైన సమాజం ఆరోగ్యవంతమైన భవిష్యత్తుకు దారితీస్తుందంటూ జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి పేర్కొన్నారు. ఓర్వకల్లు మండలం నన్నూరు గ్రామపంచాయతీలో "స్వర్ణాంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా వ్యక్తిగత మరియు సమాజ పరిశుభ్రత" థీమ్‌తో నిర్వహించిన ర్యాలీలో పాల్గొన్న ఆమె జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి నెల మూడో శనివారం స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాలు నిర్వహిస్తు న్నామని తెలిపారు. వ్యక్తిగత పరిశుభ్రత, ప్లాస్టిక్ వినియోగ నియంత్రణ, నీటి వనరుల సంరక్షణపై ప్రజల్లో అవగాహన పెంచుతున్నా మని పేర్కొన్నారు. రోజుకు రెండు సార్లు స్నానం చేయడం, తినే ముందు-తర్వాత చేతులు కడుక్కోవడం, వారానికి ఒకసారి గోర్లు కత్తిరించుకోవడం వంటి అలవాట్లు చిన్నప్పుడే నేర్పితే జీవి తాంతం పాటించే అవకాశం ఉందని తల్లిదండ్రులకు సూచించారు. ప్రభుత్వం నిర్మించిన టాయిలెట్లను సరైన విధంగా వినియోగించకపోవడం వల్ల మహిళలు రాత్రివేళ బయటికి వెళ్లే ప్రమాదాలు ఎదురవుతున్నాయని, అందువల్ల ప్రతి ఇంటి టాయిలెట్‌ను ఉపయోగించాల్సి న అవసరాన్ని స్పష్టం చేశారు. బహిరంగ మల విసర్జన వల్ల మట్టి, నీరు కలుషితం అవుతాయని, దీంతో ప్రమాదకర వ్యాధులు వ్యాపించే అవకాశం ఉందని హెచ్చరించారు. కాలుష్య ప్రభావంతో ప్రతి పది మందిలో ఐదుగురికి క్యాన్సర్ ప్రమాదం ఉన్నట్లు ..

• వివరాలు 2లో

# రబీ పంటలకు.. నీరు లేనట్లే..!

- జనవరి 10వ తేదీ వరకు తుంగభద్ర జలాలు..
- ఐసీసీ సమావేశంలో తీర్మానం చేసిన డ్యాం అధికారులు




**హాలహర్వి, నవంబరు15, ప్రభాతవార్త;** ఆంధ్ర, కర్ణాటక రాష్ట్రాలకు సాగు, తాగునీరు అందించే తుంగభద్ర జలాశయం నుంచి ఎల్ఎల్‌సీ కాలువకు విడుదల చేసే నీరు వచ్చే ఏడాది జనవరి 10వ తేదీ వరకే నీటిని విడుదల చేస్తామని ఐసీసీ సమావేశం తీర్మానించింది. ప్రస్తుతం ఆయకట్టు పరిధిలో సాగుచేసిన పంటలకు తుంగభద్ర జలాలను జనవరి 10వ తేదీ వరకు విడుదల చేసేందుకు ఐసీసీ కమిటీ నిర్ణయించింది. శుక్రవారం బెంగళూరు విధాన పరిషత్‌లో జలవనరులశాఖ కార్యాలయంలో 125 ఐసీసీ (నీటి సలహా మండలి) సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి తుంగభద్ర బోర్డు నీటి పారుదల కమిటీ చైర్మన్ శివరాజ్ తంగడిగే అధ్యక్షత వహించారు. కర్ణాటక జలవనరుల శాఖ మంత్రి, డిప్యూటీ సీఎం డి.కె.శివకుమార్, మంత్రి బోసరాజు, ఎమ్మెల్యేలు తుంగభద్ర బోర్డు చైర్మన్ పాండే, బోర్డు ఎస్ఈ నారాయణనాయక్, ఇతర ఇంజనీర్లు రైతులతో కలిసి సమావేశంలో పాల్గొన్నారు. జలవనరుల శాఖ మంత్రి డిప్యూటీ సీఎం డి.కె.శివకుమార్ మాట్లాడారు. ప్రస్తుతం తుంగభద్ర జలాశయంలో 75.989 టీఎంసీల నీరు నిల్వ ఉందని తెలిపారు. ఈ నీటిని తుంగభద్ర జలాశయం కింద ఆంధ్రప్రదేశ్‌లోని ఎల్ఎల్‌సీ, ఎహెచ్ఎల్‌సీతో పాటు కర్ణాటకలోని ఆర్‌బీ ఎంసీ ఇతర కాలువ కింద సాగులో ఉన్న జనవరి వరకు నీరు అందించాలని నిర్ణయించారు. తుంగభద్ర జలాశయం నుంచి రోజుకు 1.50 నుంచి 1.75 టీఎంసీల నీరు వినియోగం అవుతుంది. దీని ప్రకారం జనవరి 10 నాటికి స్టాండింగ్ క్రాప్ నీరు అంది, రైతులకు దిగుబడులు చేతికి వస్తాయని తెలిపారు. ఆ తర్వాత తుంగభద్ర జలాశయంలో బెడ్ లెవెల్ వరకు నీరు ఉంచుకుని తరువాత నూతనంగా రూ.80 కోట్లతో క్రస్ట్ గేట్లను డ్యాంకు అమర్చుతామని తెలిపారు.

**- రబీ పంటకు నీరు ఇవ్వలేం :**

తుంగభద్ర జలాశయంలో 80 టీఎంసీల నీరు నిల్వ ఉంటుంది. కాబట్టి రబీ సీజన్‌లో పంటల సాగుకు నీరు వదలాలని కొందరు రైతులు, రైతు సంఘం నాయకులు ఐసీసీ సమావేశంలో అధికారులను కోరారు. ఇందుకు కర్ణాటక డిప్యూటీ సీఎం డి.కె.శివకుమార్ స్పందిస్తూ డ్యాంకు కొత్త గేట్లు అమర్చడం వల్ల రబీకి నీరు ఇవ్వడం సాధ్యపడదని తెలిపారు. రబీకి నీరు వదిలితే క్రస్ట్ గేట్లు అమర్చడం ఆలస్యం అవుతుందన్నారు. డ్యాంకు క్రస్ట్ గేట్లు అమర్చకపోతే డ్యాంకే ప్రమాదం ఏర్పడుతుందని తెలిపారు. ఆంధ్ర, కర్ణాటక రాష్ట్రాల రైతులకు నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని తెలిపారు. రైతు సంఘం నాయకులు, అధికారులు ఈ విషయాన్ని రైతులకు అర్థమయ్యేలా వివరించాలని సూచించారు.

## రహదారి ప్రమాదాల నియంత్రణే లక్ష్యం..

: కర్నూలు రేంజ్ డిఐజి డాక్టర్ కోయ ప్రవీణ్
జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్



**కర్నూలు నవంబర్ 15 ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రతి శనివారం రోడ్డు భద్రత పై ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని పోలీసు అధికారులకు కర్నూలు రేంజ్ డిఐజి డాక్టర్ కోయ ప్రవీణ్ జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాలు జారీ చేశారు. వాహనదారులు రహదారి భద్రత నియమాలు పాటిస్తే రోడ్డు ప్రమాదాల నివారణ సాధ్యమవుతుందని తెలిపారు. ఈ సంధర్భంగా ఈ రోజు జిల్లా వ్యాప్తంగా ఉన్న ఆయా పోలీసు స్టేషన్ పరిధులలో జిల్లా పోలీసు అధికారులు ప్రజలకు రోడ్డు భద్రత , ట్రాఫిక్ నిబంధనల పై సమావేశాలు నిర్వహించి, అవగాహన కల్పిం చారు. మైనర్లు వాహనాలు నడపకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. బైక్ లు నడిపే వారు ఖచ్చితంగా హెల్మెట్లు ధరించే విధంగా , ఓవర్ స్పీడ్ , ఓవర్ లోడ్ తో వాహ నాలు వెళ్ళకుండా, డ్రంకెన్ డ్రైవ్ చేయరాదని తదితర రోడ్డు భద్రత ప్రాముఖ్యతల పై ప్రజలకు అవగాహన కల్పించారు.



## స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర సాధనలో అందరు కలిసిరావాలి

- స్వచ్ఛంధ్ర సాధనంలో ఏవరిని ఉపేక్షించేది లేదు
- ఎమ్మెల్యే కోట్ల జయసూర్యప్రకాష్‌రెడ్డి



**బేతంచెర్ల, నవంబరు 15, ప్రభాతవార్త:** స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర సాధనలో ప్రతిఒక్కరు భాగస్వాములు కావాలని అలాగే స్వచ్ఛంధ్ర సాధనలో ఏవరైనా ప్లాస్టిక్ రహిత బహిరంగ మలవిసర్జన రహిత నియోజకవర్గంగా తీర్చిదిద్దడంలో నిబంధనలకు వ్యతిరేకంగా వ్యవహరిస్తే ఉపేక్షించేది లేదని డోన్ నియోజకవర్గ ఎమ్మెల్యే కోట్ల జయసూర్య ప్రకాష్‌రెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిరంతరం కొనసాగిస్తున్న స్వర్ణాంధ్ర స్వచ్చాంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం జరిగిన అవగాహన కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. నగర పంచాయితీ కమిషనర్ హరిప్రసాద్ ఆధ్వర్యంలో విద్యార్థులు పొదుపు మహిళలు అధికారులు ఎమ్మెల్యేకు ఘనస్వాగతంపలికారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ బహిరంగ ప్రదేశాల్లో పొగతాగడం నిషేధించేందుకు తెచ్చిన చట్టాన్ని అమలుచేయడంలో జరిమానాలు విధించడం జరిగిందని దీంతో బహిరంగ ప్రదేశాల్లో పొగతాగడం అనేది తగ్గిందన్నారు. అలాగే స్వచ్ఛంధ్ర సాధనలో బహిరంగ ప్రదేశాల్లో మలవిసర్జన చేసిన ప్లాస్టిక్‌కవర్లు, వస్తువులు వాడినా, విక్రయించినా ఏవరిని ఉపేక్షించకుండా జరిమానాలు విధిస్తారని హెచ్చరించారు. ప్రతిఒక్కరు వ్యక్తిగత శుభ్రత పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇచ్చి స్వర్ణాంధ్ర, స్వచ్ఛాంధ్ర సాధనలో భాగస్వాములుగా నిలవాలని హితవు పలికారు. ఎమ్మెల్యే ప్రసంగం అనంతరం అధికారులతో ప్రభుత్వ అతిథిగృహం నందు సమీక్షసమావేశం నిర్వహించి మండలంలోని అయాశాఖల పురోగతిని అడిగి తెలుసుకున్నారు. డిఎల్‌డివో నరసింహారెడ్డి, మెప్మా పీడి వెంకటదాసు, స్పెషల్ అఫీసర్ బషిరున్నిసా బేగంలు మహిళలు, విద్యార్థులు ప్రజలతో స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర ప్రతిజ్ఞను చేయించడం జరిగింది. ఈకార్యక్రమంలో టిడిపి టౌన్ అధ్యక్షురాలు ప్రసన్న లక్ష్మీ, మండల అధ్యక్షులు యల్లా నాగయ్య, ఎంపీడివో ఫజుల్ రహిమాన్, తహశీల్దార్ నాగమణి, ఎంఈవో సోమశేఖర్, వైద్యులు, మెప్మా సీవో సూర్యనారాయణ, ఇతరశాఖల అధికారులు, టిడిపి నాయకులు కార్యకర్తలు, బిజెపి నాయకులు నాగ మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్రలో.. చీపురు పట్టిన కలెక్టరు



**నంద్యాల, నవంబరు 15, ప్రభాతవార్తప్రతినిధి**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నెల మూడవ శనివారం రోజును స్వర్ణాంధ్ర, స్వచ్ఛంద్రా శనివారముగా ప్రకటించింది. దీనితో ఏపి మొత్తం మూడవ శనివారము స్వర్ణాంధ్రా స్వచ్ఛంద్రా పనిలో నిమగ్నము కావల్సిందే అందులో బాగంగా నంద్యాల జిల్లా వ్యాప్తంగా అన్నిమండలాల్లో, అన్ని గ్రామాల్లో ఈకార్యక్రమంలో చేపట్టారు. అందులో బాగంగా జిల్లా సర్వోన్నతాదికారి అయిన రాజకుమారి చీపురు చేత పట్టి కలెక్టరు కార్యాలయం అవరణంలో శుబ్రం చేశారు. ఈసందర్బముగా కలెక్టరు మాట్లా డుతూ ప్రతి నెల మూడవ శనివారము నిర్వహించే స్వర్ణాంధ్రా, స్వచ్ఛంద్రాలో ప్రజలందరూ పాల్గొన్నాలన్నారు. పరి శుభ్రతను వ్యక్తిగత బాద్యతగా సామాజిక కర్తవ్యంగా బావించి ప్రతి ఒక్కరూ తమ పరిసరాలను శుబ్రంగా ఉంచడములో ముందుండాలని పిలుపు నిచ్చారు. పరి శుబ్రమైన వాతావరణం అరోగ్యకర జీవ నానికి సమాజ అభ్యున్నతికి అబివృద్దికి పునాదిగా నిలుస్తుందని అమె గుర్తు చేశారు. డిఆర్ఓ రాంనాయక్ అద్వర్యంలో కలెక్టరేట్ సిబ్బంది కార్యాలయ ప్రాంగణ ములో చెత్త తొలగింపు ,మొక్కల సంరక్షణ పరిసరా పరిశుభ్రత కార్య క్రమాల్లో కలెక్టరుతో పాటు జేసి కార్తిక్ ,అదికారులు ఇబ్బంది పాల్గొన్నారు.

# మైనర్ డ్రైవింగ్‌పై.. కేసులు..!

: 2025 జనవరి-అక్టోబర్ వరకు 675 కేసులు నమోదు..
: మొదటి తప్పిదానికి కౌన్సిలింగ్, రెండవసారి రూ.5,000 జరిమానా



**కర్నూలు, నవంబర్ 15, ప్రభాతవార్త :** కర్నూలు జిల్లాలో మైనర్ డ్రైవింగ్ కేసులు పెరుగుతున్న నేపథ్యం లో జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ తెలిపారు చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటున్నట్లు. 2025 జనవరి నుండి అక్టోబర్ వరకు జిల్లాలో మొత్తం 675 మైనర్ డ్రైవింగ్ కేసులు నమోదు చేసినట్లు వెల్లడించారు. తెలిసి-తెలియని డ్రైవింగ్ కారణంగా జరిగే రోడ్డు ప్రమాదాలు కుటుంబాలకు తీరని నష్టాన్ని కలిగిస్తున్నాయని, అందువల్ల మైనర్లకు వాహనాలు ఇవ్వరాదని తల్లిదండ్రులకు, వాహన యజమానులకు సూచించారు. జిల్లాలో పలు ప్రదేశాల్లో, పాఠశాలలు-కళాశాలల్లో రోడ్ సేఫ్టీ అవేర్‌నెస్ కార్యక్రమాలు నిర్వహిస్తూ, విద్యార్థి దశ నుంచే రోడ్డు భద్రతపై అవగాహన కల్పిస్తున్నట్లు ఎస్పీ తెలిపారు. మితిమీరిన వేగం, సెల్‌ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయడం, సైలెన్సర్లు తొలగించి విన్యాసాలు చేయడం వంటి చర్యలపై కూడా కఠిన చర్యలు తప్పవని తెలిపారు. ప్రజల రాకపోకలకు అంతరాయం కలిగించే డ్రైవింగ్‌ను సహించబోమని స్పష్టం చేశారు. మైనర్లు వాహనం నడుపుతూ పట్టుబడినప్పుడు మొదటి తప్పిదంగా తల్లిదండ్రుల సమక్షంలో కౌన్సి లింగ్ నిర్వహించి విడుదల చేస్తారు. రెండవసారి పట్టుబడితే రూ.5,000 జరిమానా విధించబడుతుంది. అదే విధంగా, మైనర్లు డ్రంక్ అండ్ డ్రైవ్ లో చిక్కుకున్నట్లయితే, తల్లిదండ్రులపై లేదా వాహన యజమానులపై కేసులు నమోదు చేసి, వాహనాలను సీజ్ చేస్తామని ఎస్పీ హెచ్చరించారు.

# వైద్య విద్యను ప్రైవేటీకరణ చేయడం ధుర్మార్గం



**- మాజీ ఎమ్మెల్యే శ్రీదేవమ్మ**

**తుగ్గలి,నవంబరు 15,ప్రభాతవార్త:** పేద విద్యార్థులకు వైద్య విద్యను దూరం చేసేందుకు సి.ఎం.చంద్రబాబు కుట్రలు చేస్తున్నారని ఇది ముమ్మాటికి ధుర్మార్గమైన చర్య అని పత్తికొండ మాజీ ఎమ్మెల్యే శ్రీదేవమ్మ అన్నారు. శనివారం మండల పరిధిలోని జొన్నగిరి గ్రామంలో ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను నిరసిస్తూ స్తానిక వైసిపి నాయకులు ఎంపిటిసి ఎర్ర నాగన్న, రాష్ట్ర వాల్మీకి ఫెడరేషన్ మాజీ డైరెక్టర్ గుంతాదేవి, గుంత రఘు, ఫక్కీరప్ప, ఎస్సీ సెల్ జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబరు సుంకప్ప తో కలిసి కోటి సంతకాలు కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా మాజీ ఎమ్మెల్యే శ్రీదేవమ్మ శ్రీరామలింగేశ్వరస్వామి నూతన ధ్వజస్థంభ ప్రతిష్ట సంధర్భంగా స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేసి మొక్కును చెల్లించుకున్నారు. ఈ సంధర్భంగా ఆమె మాట్లాడుతు పేదవారికి మెడికల్ విద్యను అందకుండా చేయాలని కూటమి ప్రభుత్వం కక్ష కట్టిందన్నారు. ఇది ప్రజల ప్రభుత్వమా లేక ప్రైవేట్ ప్రభుత్వమా అని ఆమె సూటిగా ప్రశ్నించారు. రూ.2 లక్షల కోట్లతో అమరావతి నిర్మిస్తానని ప్రగల్భాలు పలుకుతున్న ప్రభుత్వం కేవలం రూ.2వేల కోట్లతో మెడికల్ కాలేజీలు కట్టలేరా అన్నారు. ఇప్పటికైన ప్రభుత్వం మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని మాజీ ఎమ్మెల్యే డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి జిల్లా ఉపాధ్యాక్షుడు నగేష్, ఐటి వింగ్ తాలుకా అధ్యక్షుడు శేఖర్‌రెడ్డి, కడమకుంట్ల అమర్నాథ్‌రెడ్డి సోమశేఖర్‌రెడ్డి, పసుల హనుమన్న దివాకర్. సుధాకర్, రాంపురం సర్పంచ్ కమాల్‌బాష, ఓబులేష, గంగాధర్, గోవిందరాజులు, రామాంజనేయులు, రంజాన్‌బాష, శవాసప్ప, మనోహర్, ఆంజినేయులు తదితరులు పాల్గొన్నారు.

## స్వర్ణాంధ్ర-స్వచ్ఛం ఆంధ్ర..
# కార్యక్రమం లో డిఎంహెచ్ఓ

: జిల్లా ఆరోగ్యశాఖ కార్యాలయంలో పరిశుభ్రత ర్యాలీ, ప్రమాణం

**కర్నూలు, హాస్పిటల్ నవంబర్ 15 ప్రభాతవార్త :** జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఎల్. భాస్కర్ ఆధ్వర్యంలో జిల్లా ఆరోగ్యశాఖ కార్యాలయంలో స్వర్ణాంధ్ర-స్వచ్ఛం ఆంధ్ర కార్యక్రమం నిర్వహించారు. కార్యాలయ సిబ్బంది ర్యాలీ నిర్వహించి, మానవహారం ఏర్పాటు చేసి పరిశుభ్రతపై ప్రమాణం చేశారు. వ్యక్తిగత పరిశుభ్రత మరియు పరిసరాల పరిశుభ్రత ప్రాముఖ్యతను తెలియజేస్తూ నినాదాలు చేస్తూ ప్లే కార్డులు ప్రదర్శించారు. డాక్టర్ ఎల్. భాస్కర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు వ్యక్తిగత పరిశుభ్రత పాటించడం ద్వారా ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని తెలిపారు. రోజుకు రెండుసార్లు స్నానం చేయడం, మలమూత్ర విసర్జన తర్వాత మరియు భోజనం ముందు సబ్బుతో చేతులు కడుక్కోవడం, శాస్త్రీయ రీతిలో చేతులు కడుక్కోవడం, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం, వ్యక్తిగత మరుగుదొడ్ల వినియోగాన్ని ప్రోత్సహించడం వంటి చర్యలను కుటుంబ స్థాయిలో పాటించాలని సూచించారు. గ్రామాల్లో వైద్య సిబ్బంది ప్రజలకు పరిశుభ్రతపై అవగాహన కల్పించాలని, ముఖ్యంగా బహిరంగ మల-మూత్ర విసర్జన దుష్పరిణామాలను వివరించాలని చెప్పారు. కార్యక్రమంలో ఏవో అరుణ, బ్లైండ్నెస్ కంట్రోల్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ హిమబిందు, డాక్టర్ రఘు, డెమో ప్రకాశ్ రాజు, హెచ్ఈఓ బాబా ఫక్రుద్దీన్, డిప్యూటీ హెచ్ఈఓ పద్మావతి, ఎస్ఓ హేమసుందర్, డిపిహెచ్ఎన్ఓ అన్నపూర్ణ తదితర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.




## అప్పులబాధతో.. రైతు మృతి

- దాదాపు రూ.10లక్షల దాకా అప్పులు ఉన్నట్లు సమాచారం..

**వెల్దుర్తి,నవంబర్15,ప్రభాతవార్త :** మండల పరిధిలోని గుంటుపల్లి గ్రామానికి చెందిన రైతు సుధాకర్(45) అప్పులబాధతో మరణించినట్లు మృతుని భార్య శ్రీదేవి వెల్దుర్తి పోలీసులకు ఫిర్యాదు చేసింది.వెల్దుర్తి పోలీస్‌స్టేషన్ పరిధి లద్దగిరి రోడ్డులోని కందిపోలాల్లో శుక్రవారం అనుమానస్పదంగా మరణించడంపై పోలీసులు విచారణ చేపట్టారు.మృతుని భార్య తన ఫిర్యాదులో తమకు 2 ఎకరాల పొలం ఉందని ఆ పొలంలోనే పంటలు సాగుచేస్తూ తమ కుటుంబాన్ని పోషించుకుంటున్నామన్నారు.అయితే పంటల పెట్టుబడికై,కుటుంబ అవసరాలకై బ్యాంకులో రూ.3లక్షలు, ప్రైవేటు వ్యక్తుల వద్ద రూ.6లక్షలు అప్పులు ఉన్నాయన్నారు.వాటిని ఎలా చెల్లించాలో అనే మనోవేదనతో మరణించాడని తెలిపింది.ఆమె ఫిర్యాదు మేరకు వెల్దుర్తి ఎస్సై నరేష్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

## మెగాజాబ్ మేళాలో 134 మంది ఉద్యోగాలకు ఎంపిక



**ఆళ్లగడ్డ, నవంబరు 15, ప్రభాతవార్త:** ఆళ్లగడ్డలోని కెవి సుబ్బారెడ్డి కళాశాలలో ఎమ్మెల్యే భూమా అఖీల ప్రియ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన మెగాజాబ్ మేళాలో 134 మంది యువత ఉద్యోగాలకు ఎంపికయ్యారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే భూమా అఖీల ప్రియ చేతులమీదుగా వారికి అపాయింట్మెంట్ అర్డర్ లెటర్లు అందించారు. అనంతరం ఎమ్మెల్యే భూమా అఖీల ప్రియ మాట్లాడుతూ 10 కంపెనీలతో నిర్వహించిన మెగా జాబ్ మేళాలకు 231 మంది హాజరుకాగ అందులో 134 మంది యువతి యువకులు ఉద్యోగాలకు ఎంపికయ్యారని తెలిపారు. ఉద్యోగాలకు ఎంపికైన ప్రతిఒక్కరు మంచిగా జాబ్‌చేసుకొని వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. రాబోయే రోజులో ఇంకా మరిన్ని జాబ్‌మేళాలు ఆళ్లగడ్డలో నిర్వహిస్తామని ఆళ్లగడ్డ నియోజకవర్గంలో నిరుద్యోగ యువత ఏవరు లేకుండా చుసుకుంటామన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామి మేరకు ఆళ్లగడ్డ తాలూకకకు

# దత్తత ప్రక్రియ పై అవగాహన కలిగి ఉండాలి

: ఆత్మకూరు ప్రాజెక్ట్ సిడిపిఓ కోటేశ్వర

**ఆత్మకూరు, నవంబర్ 15, ప్రభాతవార్త :**




దత్తత మాసోత్సవాలు నవంబరు 2025 లో భాగంగా మహిళ అభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ అధికారిణి వి.లీలావతి దేవి ఆదేశాల మేరకు జిల్లా బాలల పరిరక్షణ విభాగం అధికారిణి స్వప్న ప్రియదర్శిని పర్యవేక్షణలో, శనివారం పట్టణం లోని ఐసిడిఎస్ ఆత్మకూరు సిడిపిఓ కోటేశ్వరమ్మ ఆధ్వర్యంలో ప్రాజెక్టు లెవెల్ మీటింగ్ లో సూపర్వైజర్లు అంగన్వాడీ టీచర్లకు దత్తత ప్రక్రియపై సూపర్వైజర్లు అంగన్వాడి టీచర్లలకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. జిల్లా బాలల పరిరక్షణ విభాగం, నంద్యాల నుండి సంరక్షణ అధికారి ఏ.దర్గయ్య మాట్లాడుతూ గ్రామాలలో పట్టణాలలో చట్టబద్ధమైన దత్తత ప్రక్రియ గురించి తెలియజేస్తూ ఎవరికైతే పిల్లలు లేరో? ఆరోగ్య పరీక్షలు చేయించుకున్న పిల్లలు కలగరని తెలిసినప్పుడు కేంద్ర దత్తత సంస్థలో నమోదు చేసుకుని తల్లిదండ్రులను కోల్పోయిన అనాధ పిల్లలకు, వదిలివేయబడిన పిల్లలకు మంచి భవిష్యత్తు, మంచి కుటుంబాన్ని ఇచ్చిన వాళ్ళం అవుతామని తెలియజేశారు. కావున మండల స్థాయిలో సూపర్వైజర్లు, అంగన్వాడీ టీచర్లు ఆయాలు గ్రామాలు, పట్టణాలలో దత్తత ప్రక్రియ పై అవగాహన కల్పించాలని కోరడం జరిగింది. ఆత్మకూరు ప్రాజెక్ట్ సిడిపిఓ మాట్లాడుతూ సూపర్వైజర్లు అంగన్వాడీ టీచర్లు దత్తత కొరకు ఎలా నమోదు చేసుకోవాలి, దత్తత అంటే ఏంటి? ఎవరు అర్హులు, ఏ వయసు వారిని ఎవరికి దత్తత ఇవ్వవచ్చు అనే విషయంలో అవగాహన కలిగి ఉండి గ్రామాలలో పట్టణాలలో అవగాహన కల్పించాలని సూపర్వైజర్ లను అంగన్వాడి టీచర్లను ఆయాలను వివరించారు. అంగన్వాడి సూపర్వైజర్లు ఆయాలు పాల్గొన్నారు.

## శ్రీశ్రీశ్రీ కౌలుట్ల చెన్నకేశవస్వామి ఆలయ జీర్ణోద్ధరణ విగ్రహ ప్రతిష్ట

– పూజా కార్యక్రమంలో రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్



**దేవనకొండ, నవంబరు 15, ప్రభాతవార్త;** మండలంలోని కప్పట్రాళ్ల రిజర్వ్ ఫారెస్టులో వెలిసిన శ్రీశ్రీశ్రీ కౌలుట్ల చెన్నకేశవస్వామి ఆలయ జీర్ణోద్ధరణ కార్యక్రమంగా ఘనంగా జరిగింది. ఆలయ ప్రాంగణంలో హోమం, ప్రత్యేక పూజా కార్యక్రమాలను, విగ్రహ ప్రతిష్ట చేపట్టారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్ కప్పట్రాళ్ల బొజ్జమ్మ, దేవనకొండ మాజీ ఎంపీపీ కప్పట్రాళ్ల రామచంద్రనాయుడు పాల్గొని పూజలు చేపట్టారు. ఈ సందర్భంగా రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్ కప్పట్రాళ్ల బొజ్జమ్మ, దేవనకొండ మాజీ ఎంపీపీ కప్పట్రాళ్ల రామచంద్రనాయుడు మాట్లాడుతూ జీర్ణోద్ధరణ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. ఆలయ అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. చుట్టుపక్కల గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొని పూజలు నిర్వహించారు.

## సకాలంలో పన్నులు చెల్లించి అభివృద్ధికి సహకరించండి

**వెల్దుర్తి, నవంబర్ 15, ప్రభాతవార్త :**

మేజర్ గ్రామపంచాయతీ పరిధిలోని సచివాలయాలకు వచ్చినప్పుడు 2025-26 సంవత్సరానికి సంబంధించి సకాలంలో పన్నులు చెల్లించి అభివృద్ధికి సహకరించాలని ఇఓ లక్ష్మీనాథ్ తెలిపారు. ఆయన శనివారం మాట్లాడుతూ పట్టణ ప్రజలు తమ ఇంటిపన్నులు,కొళాయి పన్నులు,లైసెన్స్ ఫీజులు చెల్లించి గ్రామపంచాయతీ అభివృద్ధికి పాటుపడాలన్నారు.

## వెల్దుర్తి గ్రంథాలయంలో పుస్తకప్రదర్శన



**వెల్దుర్తి, నవంబర్ 15, ప్రభాతవార్త :** స్థానిక శాఖా గ్రంథాలయంలో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు గ్రంథాలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు తిరివీధి సాయిప్రసాద్ ఆధ్వర్యంలో వెల్దుర్తి గ్రంథాలయాధికారిణి తోటమ్మ అధ్యక్షతన నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా శనివారం వెల్దుర్తి ప్రభుత్వ జూనియర్ కళాశాల లైబ్రెరియన్ ఖాజా ఆధ్వర్యంలో పుస్తకప్రదర్శన చేశారు. ఈ ప్రదర్శనతో జూనియర్ కళాశాల విద్యార్థులు చాలా పుస్తకాలను చదువుకున్నారు. ఈ సందర్భంగా హెల్పింగ్‌హ్యాండ్స్ సొసైటీ అధ్యక్షులు వి.యం.హరిసింహనాయుడు మాట్లాడుతూ తప్పనిసరిగా గ్రంథాలయాలకు వచ్చి పుస్తకాలు చదువుకొని విజ్ఞానవంతులు కావాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కళాశాల విద్యార్థులు, పాఠకులు పాల్గొన్నారు.

## ప్రతిఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి



**దేవనకొండ, నవంబరు 15, ప్రభాతవార్త;** పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలని డిప్యూటీ ఎంపీడీఓ గోపాల్ అన్నారు. శనివారం స్వచ్ఛాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా దేవనకొండలో పరిసరాల పరిశుభ్రతపై ర్యాలీ నిర్వహించారు. ఎంపీడీఓ మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం స్వచ్ఛంధ్ర స్వచ్ఛ దీవాన్ కార్యక్రమం నిర్వహిస్తుందని తెలిపారు. ప్రతిఒక్కరూ పరిసరాల పరిశుభ్రతను పాటించాలని సూచించారు. పారిశుద్ధ్యం వల్ల విష జ్వరాలు ప్రబలే అవకాశం ఉందన్నారు. చెత్తను రోడ్లపై వేయకుండా చెత్త సేకరణ బండిలో వేయాలని సూచించారు. ప్రతిఒక్కరూ పరిశుభ్రతను పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి కళ్యాణ్, ఏపీఓ రాజునాయక్, పంచాయతీ కార్యదర్శి రఫీ పాల్గొన్నారు.

## మెడికల్ కళాశాలలను ప్రభుత్వమే కొనసాగించాలి




**ఆదోనిలీగల్, నవంబరు15, ప్రభాతవార్త;** కూటమి ప్రభుత్వమే మెడికల్ కళాశాలలను ప్రభుత్వమే కొనసాగించాలని, పీపీపీ విధానం రద్దు చేయాలని పీడీఎస్ఓ రాష్ట్ర నాయకులు తిరుమలేష్ డిమాండ్ చేశారు. శనివారం స్థానిక కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ విద్య అనేది మానవ హక్కు అని, అది కేవలం ధనవంతులకే పరిమితం కావడం సరికాదన్నారు. పేద విద్యార్థులు చదివి ఎదగాలన్న ఆశతో ఉన్నారని, కానీ ఈ కూటమి ప్రభుత్వ విధానాలు వారి కలలను బూడిద చేస్తున్నాయన్నారు. ప్రస్తుత సీఎం చంద్రబాబునాయుడు మాత్రం మెడికల్ కాలేజీలను ప్రైవేట్ పరం చేయడానికి ప్రయత్నిస్తున్నాడన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ ఆపాలన్నారు. మెడికల్ కళాశాలలను ప్రభుత్వమే నిర్వహించాలన్నారు. లేనిపక్షంలో విద్యార్థులతో కలిసి ఆందోళనలకు పూనుకుంటామని హెచ్చరించారు. పీడీఎస్ఓ జిల్లా కో కన్వీనర్ రాజేష్, జిల్లా నాయకుఉలు బంగారు రాజు, డివిజన్ సెక్రటరీ శివ, రంగస్వామి తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక అవసరాలు ఉన్న పిల్లల దత్తతను ప్రోత్సాహించాలి



**నందికొట్కూరు,నవంబరు 15,ప్రభాతవార్త:** ప్రత్యేక అవసరాలు ఉన్న పిల్లల దత్తతను ప్రోత్సాహించాలని నందికొట్కూరు ప్రాజెక్టు సిడిపిఓ మంగవళ్ళి, సిఎంపిఓ శ్రీనువాసులు అన్నారు.శనివారం స్తానిక ఐసిడిఎస్ కార్యాలయంలో ఈ నెల 30వరకు జరిగే జాతీయ దత్తత అవగాహన మాసోత్సవాల సంధర్భంగా అంగన్‌వాడీ కార్యకర్తలకు అవగాహన సదస్సు నిర్వహించారు. వారు మాట్లాడుతు అనాథ, వదిలివేయబడిన, లొంగిపోయిన పిల్లలతో పాటు అసమర్ధ సంరక్షకులు మరియు సందర్శన్ లేని పిల్లలను గుర్తించడానికి ప్రభుత్వం ప్రత్యేక డ్రైవ్‌లను నిర్వహించాల్సిన అవసరం ఉంది.దత్తత తీసుకోవడం యొక్క ప్రాముఖ్యతపై కీలకమైన వాటా దారులను సున్నితం చేయడానికి మరియు అటువంటి పిల్లలను చట్టబద్ధంగా దత్తత తీసుకోవడానికి ప్రోత్సాసించడానికి ప్రయత్నాలు చేయాలన్నారు, ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు ఆశీర్వాదమ్మ,

## ఘనంగా పూజలందుకు దొర్వచెంచు లక్ష్మీనరసింహస్వామి



**రుద్రవరం, నవంబరు 15, ప్రభాతవార్తః** మండల కేంద్రసమీపం నల్లమల అటవీతీరప్రాంతంలో వెలసిన శ్రీదొర్వచెంచులక్ష్మీనరసింహస్వామి శనివారం ఏకాదశి పర్వదినాన భక్తులతో అంగరంగవైభవంగా పూజ లందుకున్నారు.ఆలయ నిర్వాహకులు కాంతి బండల శ్రీను ఆధ్వర్యంలో భక్తులకు అర్చకులచే ప్రత్యేక అభిషేకాలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేశారు.

## ఎం.పి. బైరెడ్డి శబరి చొరవతో జమ్మిచెట్టు వద్ద బోరు



**నందికొట్కూరు,నవంబరు 15,ప్రభాతవార్త:** పట్టణ సమీపంలోని జమ్మిచెట్టు వద్ద నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు బైరెడ్డి శబరి చొరవతో శనివారం పవర్ బోరు వేదయంతో పుష్కలంగా నీరు పడడంతో ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. దసరా పండుగా ఉత్సవాలకు, శ్రీశైలం కాలినడకన వెళ్ళే భక్తులు, ప్రజలు నీటి కొరకు తీవ్ర ఇబ్బంది పడుతున్నట్లు ఎంపి దృష్టికి తీసుకోవడంతో ఆమె వెంటనే స్పంధించి రూ.2.70లక్షల ఎం.పి. నిధుల కింద వేస్తున్న బోరు పనులను శనివారం మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్‌రెడ్డి పూజలు నిర్వహించి ప్రారంభించారు, ఈ సందర్భంగా పట్టణ ఉత్సవ సమితి సభ్యులు ఎం.పి.కి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో బిటెక్ రాజు, భానుప్రకాష్, నాగరాజు, వెంకటేష్, శ్రీధర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఓబులంపల్లెలో స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర

**ఆళ్లగడ్డ, నవంబరు 15, ప్రభాతవార్తః**



ప్రతినెల మూడవ శనివారం నిర్వహించు స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం ఓబులంపల్లె గ్రామ పంచాయితీలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అధికారులు పరిసరాల పరిశుభ్రత శానిటేషన్‌పై అవగాహన కల్పించి స్వర్ణాంధ్ర స్వచ్ఛంధ్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి హరిగోపాల్,మండల అభివృద్ధి అదికారి నూర్జహాన్, తహశీల్దార్ జ్యోతి రత్నకుమారి మండల విద్యా శాఖాధికారి శోభావివేకవతి, ఆరోగ్యసిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం కేజిబివి పాఠశాలను అధికారులు తనిఖీచేశారు.

## పరిశుభ్రమైన సమాజంతో.. ఆరోగ్యవంతమైన.. భవిష్యత్..!

**(మొదటి పేజీ తరువాయి ) :** గుర్తుచేశారు. నీటి కొరత ఉన్న ప్రాంతాల్లో వరి పంటకు బదులుగా కందులు, శనగలు, ఆముదం వంటి తక్కువ నీరు అవసరమయ్యే పంటలు వేస్తే రైతులకు మెరుగైన లాభాలు వస్తాయని సూచించారు. పెస్టిసైడ్స్, ఫర్టిలైజర్లు అధికంగా వినియోగించడం మట్టి నాణ్యతకు హాని కలిగిస్తోందని, నీటి వసతులు ఉన్న ప్రాంతాల్లో ఆర్గానిక్ ఫార్మింగ్‌ను ప్రోత్సహించాలని తెలిపారు. ప్రకృతి వ్యవసాయంలో తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు వచ్చేందుకు అవకాశం ఉందన్నారు. జిల్లాలో అక్షరాస్యత 56 శాతం మాత్రమే ఉందని పేర్కొన్న కలెక్టర్, వలసలకు వెళ్లే కుటుంబాలు పిల్లలను వెంట తీసుకెళ్లడం వల్ల వారి చదువు అంతరాయం కలుగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇందుకోసం ప్రభుత్వం సీజనల్ హాస్టల్స్‌ను ఏర్పాటు చేసిందని, పిల్లలను అక్కడ ఉంచి చదువు కొనసాగేలా చూడాలని తల్లిదండ్రులను కోరారు. అనంతరం పాఠశాల వంటగదిని పరిశీలించిన కలెక్టర్, మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందించాలని వంటసిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ సిఇఓ నాసర రెడ్డి, కర్నూలు ఆర్డీఓ సందీప్ కుమార్, డిపిఓ భాస్కర్, ఎంపిడిఓ నాగ అనసూయ, తహసిల్దార్ విద్యాసాగర్, డీఎల్డిఓ రమణ రెడ్డి, సర్పంచ్ బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ గౌరవ్‌దివాస్

**చాగలమర్రి, నవంబరు 15, ప్రభాతవార్తః**



గిరిజన నాయకుడు స్వాతంత్ర్య సమరయోధుడు భగవాన్ బిర్సా ముండా జయంతి సందర్భంగా నవంబరు 15న దేశమంతటా జాతీయ గౌరవ్ దివాస్‌ను జరుపుకుంటున్నట్లు జిల్లా బీసీ సంక్షేమ అధికారి మండల ప్రత్యేక అధికారి జగ్గయ్య తెలిపారు. శనివారం చాగలమర్రి పట్టణ సమీపంలో ఉన్న చెంచు కాలనీలో జన్ జాతీయ గౌరవ్ దివాస్‌ను ఘనంగా నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం మునుపటి విధానాలకు భిన్నంగా గిరిజనుల అభ్యున్నతికి పాటుపడడం జరుగుతుందన్నారు. చెంచుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పాత గృహాల్లో నివాసం ఉంటున్నామన్నారు. అవి వర్షాలు పడినప్పుడు కారుతున్నాయని చెంచులు తమ సమస్యలు అధికారుల దృష్టికి తీసుకురాగ మీ సమస్యను జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే భూమా అఖీల ప్రియ దృష్టికి తీసుకెళ్లి గృహాలు మంజూరయ్యేలా కృషిచేస్తామని అధికారులు గిరిజనులకు హామి ఇచ్చారు.ఎంపీడివో తాహేర్ ఉశేన్, ఏవో రాజేంద్ర ప్రసాద్, ఈవో తారకేశ్వరీ, హౌసింగ్ ఏఈ నవీన్, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ సుశీల, ఏపీఎం నాగమ్మ, ఎంసివో రాజ్‌కుమార్, ఐటిడిఏ సీసీ వెంకటరమణ, అంగన్‌వాడీ కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## రాష్ట్రంలో సింగిల్‌యూజ్ ప్లాస్టిక్ నిషేధం

– కమిషనర్ కిశోర్

**ఆళ్లగడ్డ, నవంబరు 15, ప్రభాతవార్తః**



రాష్ట్రంలో సింగిల్‌యూజ్ ప్లాస్టిక్‌ను రాష్ట్ర ప్రభుత్వం నిషేధించింది. వ్యాపారులు, ప్రజలు ప్లాస్టిక్‌ను వినియోగించరాదని ఆళ్లగడ్డ మున్సిపల్ కమిషనర్ కిశోర్ తెలిపారు. శనివారం మున్సిపల్‌కార్యాలయం అవరణలో స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర కార్యక్రమం నిర్వహించారు. ప్లాస్టిక్ వినియోగంపై మున్సిపల్ అధికారులు ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం కమిషనర్ కిశోర్ మాట్లాడుతూ ప్లాస్టిక్ వాడకం వల్ల ఎన్నో దుష్పరిణామాలున్నాయని ప్లాస్టిక్‌ను వాడరాదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సింగిల్‌యూజ్ ప్లాస్టిక్‌ను నిషేధించడం జరిగిందన్నారు. అనంతరం సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు.మున్సిపల్ సిబ్బంది, సచివాలయ సిబ్బంది తదితరులు మెప్మా, డ్వాక్రా పొదుపు సంఘాల మహిళలు పాల్గొన్నారు.

## అలరించిన జబర్దస్త్ టీం సభ్యులు

**హొళగుంద, నవంబరు15, ప్రభాతవార్త;**



మండలకేంద్రమైన హొళగుందలో శనివారం ఈనాడు కామెడీ షో అయిన జబర్దస్త్ టీం కమెడియన్లు వివాహ వేడుకల్లో అలరించారు. ఇందులో భాగంగా మండలకేంద్రమైన హొళగుందలోని శ్రీ సిద్దేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలో టీడీపీ యువ నాయుడు తోక వెంకటేష్ కుమార్తె తోక అంజలి మరియు సాగర్‌ల వివాహ వేడుకల్లో జబర్దస్త్ టీం లీడర్లు రైజింగ్ రాజు, గడ్డం నవీన్, శాంతకుమార్, పవన్ రాథోడ్ (లేడీ గెటప్ ఆర్టిస్ట్ పావని), టీవీ సీరియల్ షో ఆర్టిస్టు మాధురిలు వివాహ వేడుకకు ఘర్షణగా నిలిచారు. కర్నూలు ఈశ్వర్ ఈవెంట్స్ ఆర్కెస్ట్రా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సినీ పాటల సంగీత కచేరీలో పలు పాటలకు డ్యాన్సులను, స్టెప్పులను వేస్తూ వివాహానికి వచ్చిన వారందరినీ ఉత్సాహపరిచారు. అలాగే జబర్దస్త్ టీం సభ్యులు చేసిన కామెడీ అందరినీ కడుపుబ్బా నవ్వించింది.

## ట్రావెల్ బస్సుకు జరిమాన

**క్రిష్ణగిరి, నవంబర్ 15, ప్రభాతవార్త :**



మండల పరిదిలోని అమకతాడు టోల్‌ప్లాజా దగ్గర నిభంధనలకు విరుద్దంగా తిరుగుచున్న ప్రవేటు బస్సుకు జరిమాన విదించి కేసు నమోదు చేసినట్లు డోన్ ఆర్.టి.ఓ క్రాంతికుమార్ తెలిపారు.ఆయన తెలిపిన వివరాల ప్రకారం శనివారం అమకతాడు టోల్‌ఫ్లాజా దగ్గర వాహానాలు తనీఖీ చేస్తున్న హైదరాబాదు నుండి యాగంటి వెళుచున్న ఏ.పి 28టి.ఏ 3388 25 సీట్ల కల బస్సు తనీఖీ చేయాలని ఆపగా వాహానం నిలబడకుండా స్పీడ్‌గా పోవడంతో దానిని వెంబడించి బస్సును ఆపి తనీఖీ చేయగా బస్సుకు ఫిట్‌నెస్ సరిగా లేదు అలాగే రాష్ట్రంలో ట్యాక్సు చెల్లించకుండా తిరుగుచున్నారు.డ్రైవరు హేవి డ్రైవింగ్ లైసెన్సు లేదు ఇలా నిభంధనలకు ఖాతరు చేయుండా తిరుగుచున్న బస్సుకు రూ86,200 జరిమాన విధించినట్లు ఆర్.టి.ఓ తెలిపారు.

## అర్హురాలికే ప్రమోషన్ ఇవ్వాలి

**బేతంచెర్ల, నవంబరు 15, ప్రభాతవార్తః**

మండల పరిదిలోని ఆర్ఎస్ రంగాపురం రెండో అంగన్‌వాడీ సెంటర్‌లో అయాగా పనిచేస్తున్న రామేశ్వరీ అనే అర్హురాలికే ప్రమోషన్ ఇవ్వాలని అంగన్‌వాడీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు షేభారాణి శనివారం డిమాండ్ చేశారు. డోన్ సిడిపివో నిబంధనలకు విరుద్ధంగా వేరే సెంటర్‌కు సంబంధించిన మహిళకు ప్రమోషన్ ఇవ్వడం సరైంది కాదని దీనిని వెంటనే ఉప సంహారించుకోని అర్హురాలైన రామేశ్వరీకి ప్రమోషన్ ఇవ్వాలని ఆమె డిమాండ్ చేశారు

## నేటి బాలలు రేపటి యువ భారతానికి ప్రగతి రథచక్రాలు

**ఆదోనిటౌన్, నవంబరు15, ప్రభాతవార్త;**



నేటి బాలలు రేపటి యువ భారతానికి ప్రగతి రథ చక్రాలని నారాయణ పాఠశాల ఏజీఎం రమేష్‌కుమార్ పేర్కొన్నారు. బాలల దిఓత్సవ వేడుకల్లో భాగంగా శనివారం స్థానిక పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అందరికీ బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. పిల్లలు బాగా చదివి ఉన్నతంగా ఎదగాలని పిలుపునిచ్చారు. అవసరమనుకుంటే మార్గ నిర్దేశం చేద్దామని, నేటి బాలలు రేపటి పౌరులుగా ఎదగాలన్నారు. చదువుతోనే ఉజ్వల భవిష్యత్ సాధ్యమని, ప్రతిఒక్క విద్యార్థి బాగా చదువుకోవాలన్నారు. బాలల దినోత్సవ వేడుకల విశేషలను విద్యార్థులకు వివరించారు. విద్యార్థుల మధ్య కేకు కటింగ్ చేశారు.ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పుస్తకపఠనంతో మేధోశక్తిని పెంపొందించుకోవచ్చ

**మహానంది, నవంబరు 15,ప్రభాతవార్తః**



పుస్తకపఠనంతో మేధోశక్తిని పెంపొందించుకోవచ్చని తిమ్మాపురం గ్రందాలయ శాఖ అధికారి మధు పేర్కొన్నారు. మహానంది మండల కేంద్రం తిమ్మాపురం గ్రంధాలయంలో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా శనివారం పుస్తక ప్రదర్శన కార్యక్రమం నిర్వహించారు గ్రంథాలయ అధికారి మధు విద్యార్థులకు పస్తకపఠన ప్రాముఖ్యత వివరించారు. చంద్రమౌళి, మహానందీశ్వర పబ్లిక్ స్కూల్ హెచ్ఎం వై హరిబాబు, విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థులు గ్రంథాలయం వచ్చి జ్ఞానాన్ని పెంపొందించుకోవాలి

**పగిడ్యాల, నవంబరు 15,ప్రభాతవార్త**



విద్యార్థులు ప్రతిరోజు గ్రంథాలయం జ్ఞానాన్ని పెంపొందిచుకోవాలనీ గ్రంథాలయ అధికారిణి మద్దమ్మ అన్నారు. 58వ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా శనివారం స్థానిక గ్రంథాలయంలో " పుస్తకప్రదర్శన నిర్వహించారు. విద్యార్థులు పాఠకులు పుస్తకాలను పరిశీలించారు. విద్యార్థులు వివిధరకాల పుస్తకాలను ఆశక్తికరంగా తిలకించారు. రూ.50రూపాయాలు సభ్యత్వరుసుము చెల్లించి పుస్తకాలు ఇంటికి తీసుకుని వెళ్తామనీ కొంతమంది విద్యార్థులు అడిగారు. గ్రంథాలయ అధికారిణి మద్దమ్మ మాట్లాడుతూ గ్రంథాలయంలో అన్నిరకాల పుస్తకాలు వార్తాపత్రికలు అందుబాటులో ఉన్నాయన్నారు. విద్యార్థులు ప్రతిరోజు గ్రంథాలయం వచ్చివిజ్ఞానాన్ని అభివృద్ధి చేసుకోవాలన్నారు. విద్యార్థులకు స్వీట్స్ గ్రంథాలయ అధికారిణి మద్దమ్మ అందజేశారు. జెడ్పీపాఠశాల విద్యార్థులు, పాఠకులు పాల్గొన్నారు.

## మైపర్ ఫార్మసీ కళాశాలలో వై 25 బ్యాచ్‌కు ఇంక్షన్ ప్రోగ్రాం

**కర్నూలు విద్య, నవంబరు 15, ప్రభాతవార్తః**



నగరంలోని ఏ క్యాంపు నందు గల మైపర్ ఫార్మసీ కళాశాల యందు వై25 బ్యాచ్ బి ఫార్మసీ మరియు డిఫార్మ విద్యార్థులకు ఓరియంటేషన్ నిర్వహించడం జరిగింది. జవహార్‌లాల్ నెహ్రు టెక్నాలజికల్ యూనివర్శిటి డైరెక్టర్ అఫ్ ఎవల్యుషన్ డాక్టర్ మరియు ప్రొఫెసర్ వి నాగప్రసాద్ నాయుడు ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులకు ఫార్మసీ విద్య యొక్క గొప్పతనాన్ని, భవిష్యత్తులో ఎలా చదువుకోవాలని ఎవిధంగా ఉద్యోగాలు కావాలి అనే విషయం మీద విద్యార్థులకు అవగాహన కల్పించారు. కళాశాల డైరెక్టర్ డాక్టర్ సతీష్, కళాశాల అకాడమిక్ డైరెక్టర్ డా.ఎస్ స్టెల్లా సతీష్, కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎం రాజకుమార్, వైస్ ప్రిన్సిపాల్ డా.కాసర్ల సురేష్, ఇతర అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు. నిర్వహించిన వివిధ స్పోర్ట్స్‌లో విద్యార్థులకు బహుమతులు అందజేయడం జరిగింది.

## విద్యార్థులు పుస్తకపఠనం అలవాటుగా మార్చుకోవాలి

**అవుకు రూరల్, నవంబరు 15, ప్రభాతవార్తః**



విద్యార్థిని విద్యార్థులు పుస్తకపఠనం అలవాటుగా మార్చుకొని ప్రతిరోజు గ్రంథాలయనికి వచ్చి పుస్తకాలు చదివి మేధాశక్తిని సంపాదించవచ్చని ఉపాధ్యాయుడు శివ పేర్కొన్నారు. శనివారం 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను పురస్కరించుకొని గ్రంథాలయ ఇంచార్జ్ పి రామదాసు ఆధ్వర్యంలో పుస్తకప్రదర్శన నిర్వహించారు. గ్రంథాలయ ఇంచార్జ్ రామదాసు మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు గ్రంథాలయాన్ని సందర్శించి కావాల్సిన పుస్తకాలను చదివి విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలన్నారు. క్రమశిక్షణతో మెలిగి భావి భారత పౌరులుగా మెలగాలన్నారు. విద్యార్థిని విద్యార్థులు, పాఠకులు పాల్గొన్నారు.

## గ్రంధాలయంలో పుస్తక ప్రదర్శన

**పాములపాడు, నవంబరు 15, ప్రభాతవార్తః**



పాములపాడు శాఖ గ్రంథాలయం నందు 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా గ్రంథాలయ అధికారి సివి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో పుస్తక ప్రదర్శన నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పాములపాడు మండలంలోని విద్యార్థులు, ప్రజలు గ్రంథాలయాన్ని సందర్శించాలని కోరారు. అవసరమైన పుస్తకాలను అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. గ్రంథాలయం ద్వారా విజ్ఞానాన్ని పెంచుకోవచ్చన్నారు. ఈకార్యక్రమంలో విద్యార్థులు, పాఠకులు వెంకటేశ్వర్లు, రవి, పరమేష్‌లు పాల్గొన్నారు.

## ఘనంగా గుండం అభయాంజేయస్వామి తిరునాల

**కొలిమిగుండ్ల, నవంబరు 15, ప్రభాతవార్తః**



కొలిమిగుండ్లమండల పరిధిలోని కోర్‌మాన్‌పల్లి గ్రామ సమీపాన వున్న గుండం అభయాంజనేయస్వామి దేవాలయంలో కార్తీక నాల్గవ శనివారం, తిరునాల సందర్భంగా శనివారం ఉదయం నుండి భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. గుండమాంజనేయస్వామి ప్రాంగణంలో హరిభజనలు, కోళ్ళన్నలతో కోలాహాలంగా భక్తులు ఆనందంతో గడిపారు. అనంతరం మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం భక్తులకు కల్పించారు. ఈతిరునాల ఏర్పాట్లను సిఐ రమేష్ బాబు ఆధ్వర్యంలో గట్టి బందోబస్తు నిర్వహించారు. మండలంలోని వివిధ గ్రామాల ప్రజలు గుండమాంజనేయస్వామిని దర్శించుకున్నారు.

## నిరంతరం దివ్యాంగుల సమస్యల పరిష్కారానికై కృషి చేస్తా

**ఆదోనిలీగల్, నవంబరు 15, ప్రభాతవార్త;**




నిరంతరం దివ్యాంగుల సమస్యల పరిష్కారానికై కృషి చేస్తామని దివ్యాంగుల సంక్షేమ సంఘం (డీఈఎఫ్) రాష్ట్ర ఉపాధ్యక్షుడు కమతం వెంకటేష్ పేర్కొన్నారు. శనివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఆదోని ఏరియా ఆసుపత్రిలో దివ్యాంగులు వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన వాళ్లు రీ వెరిఫికేషన్ చెకప్ ఆదోని ఏరియా ఆసుపత్రిలో నిర్వహించారు. దివ్యాంగులను ప్రభుత్వం విస్మరించడం జరిగితే సహించేది లేదన్నారు. ఎన్నికల సమయంలో దివ్యాంగుల ఓట్లను ఓటు బ్యాంకుగా వాడుకుని ఆ తర్వాత గెలిచాక వారిని మరువడం బాధాకరమన్నారు. ఇప్పటికైనా దివ్యాంగులకు పింఛన్లను మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. రీ వెరిఫికేషన్ పేరుతో అర్హులైన వారికి అన్యాయం జరిగితే చూస్తూ ఊరుకోబోమన్నారు. లేనిపక్షంలో దివ్యాంగుల పక్షాన నిలబడి ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాటాలకు పూనుకుంటామని హెచ్చరించారు.

## పుస్తక పఠనంతో విజ్ఞానాన్ని పెంపొందించుకోవచ్చు

**మంత్రాలయం, నవంబరు15, ప్రభాతవార్త;**



పుస్తక పఠనంతో విజ్ఞానం అలవడుతుందని గ్రంథాలయ అధికారిణి జె.వసంతలక్ష్మి పేర్కొన్నారు. మంత్రాలయంలోని గ్రంథాలయంలో 58వ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా రెండోరోజు శనివారం పుస్తక ప్రదర్శన కార్యక్రమం నిర్వహించారు. ఆయా పాఠశాలల హెచ్ఎంలు, పాఠశాల విద్యార్థులతో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రంథాలయాలు విజ్ఞాన బాండాగారాలని, గ్రంథాలయాల్లో లభించే పుస్తకాలను చదివి విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. గ్రంథాలయాల సేవలను ప్రతిఒక్కరూ వినియోగించుకోవాలని వారు కోరారు.

# పరిసరాలను పరిశుభ్రంగా వుంచుకోవడం అందరి బాధ్యత..!

**పగిద్యాల, నవంబరు 15, ప్రభాతవార్త :** పరిసరాలను పరిశభ్రంగా వుంచుకోవడం అందరి బాధ్యత అని ఎంపిడిఓ సుమి త్రమ్మ, ఎంఈఓ పి.సుభాన్ అన్నారు. మండల కేంద్రమైన పగిద్యాలలో శనివారం స్వచ్ఛఆంధ్ర- స్వచ్ఛదివస్ కార్యక్రమంలో భాగంగా ఎంపిడిఓ సచివాలయం -1, సచివాలయం -2, ఏఓ కార్యాయలం సమీపంలోని సరిసరాలను పరిశభ్రంపరిచారు. ఎంపిడిఓ కార్యాలయం నుండి ఎంఈఓ కార్యాలయం మీదుగా బస్టాండువరకు విద్యార్థులు భారీ ర్యాలీ నిర్వహించారు. బస్టాండులో మానవహారం నిర్వహించారు. ఈ సందర ్భగా ఎంపిడిఓ,



ఎంఈఓ మాట్లాడుతూ ఆరోగ్యాలను దృష్టిలో వుంచుకుని వ్యక్తిగత సమాజిక పరిశుభ్రత అందరు పాటిం చాలనీ సూచించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటిసి పుల్యాల దివ్య, ఎంపిడిఓ సుమిత్రమ్మ, ఎంఈఓ పి.సుభాన్, డిప్యూటీ ఎంపిడిఓ అబ్బుర్ రహీం, ఏఓ నాగేంద్రకుమార్, సచివాలయ సిబ్బంది, ఎంజి ఎన్ఆర్ సిఈఎస్ సిబ్బంది విద్యార్థులు గ్రామప్రజలు పాల్గొన్నారు.

**స్థానిక జెడ్పీపాఠశాలలోస్వచ్ఛ ఆంధ్ర-** స్వచ్ఛదివస్ కార్యక్రమంలో భాగంగా పాఠశాల హెచ్ఎం మధుసూధనరావు అధ్వర్యంలతో విద్యార్థులు పాఠశాల ఆవరణలో ఉన్న పిచ్చిమొక్కలను విద్యార్థులు తొలగించి శుభ్రపరిచారు. చెట్లకు నీళ్ల పోశారు. విద్యార్థుల చేత హెచ్ ఎం మధుసూధన రావు ప్రతిజ్ఞహెచ్ఎం చేయించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రతతోనే సంపూర్ణ ఆరోగ్యం

**హాలహర్వి, నవంబరు15, ప్రభాతవార్త;** పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని ఎంపీడీఓ వరలక్ష్మీ, తహసీల్దార్ లక్ష్మీనారాయణ అన్నారు. శనివారం స్వచ్ఛాంధ్ర స్వచ్ఛ దీవాన్ కార్యక్రమంలో భాగంగా గ్రామాల్లో పరిసరాల పరిశుభ్రతపై



ర్యాలీ నిర్వహిరచారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం స్వచ్ఛంధ్ర స్వచ్ఛ దీవాన్ కార్యక్రమం నిర్వహిస్తుందని తెలిపారు. ప్రతిఒక్కరూ పరిసరాల పరిశుభ్రతను పాటించాలని సూచించారు. పారిశుద్ధ్యం వల్ల విష జ్వరాలు ప్రబలే అవకాశం ఉందన్నారు. చెత్తను రోడ్లపై వేయకుండా చెత్త సేకరణ బండిలో వేయాలని సూచించారు. ప్రతిఒక్కరూ పరిశుభ్రతను పాటించాలని కోరారు. ఎంఈఓలు ఈరన్న, శ్రీనివాస్‌రెడ్డి, ఏపీఓ చక్రవర్తి, పంచాయతీ కార్యదర్శులు శ్రీనివాసులు, ఓంప్రకాష్ పాల్గొన్నారు.

## ఎల్.వి. ప్రసాద్‌ని సత్కరించిన టిడిపి జిల్లా అధ్యక్షుడు

**కర్నూలు హాస్పిటల్, నవంబర్ 15, ప్రభాతవార్త :** తెలుగుదేశం పార్టీకై అంకితభావంతో సేవలందించిన శ్రీ ఎల్.వి. ప్రసాద్ కృషిని గుర్తించిన టిడిపి జాతీయ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర ఉప్పర/సాగర కార్పోరేషన్ డైరెక్టర్ పదవిని ప్రదానం చేసి



గౌరవించారు. పార్టీ కోసం కష్టపడి పనిచేసే ప్రతి ఒక్కరికి గుర్తింపు ఇచ్చే ఏకైక పార్టీ టిడిపీయేనని కర్నూలు పార్లమెంట్ అధ్యక్షులు పాలకుర్తి తిక్కారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా కర్నూలు జిల్లా టిడిపి కార్యాలయంలో తిక్కారెడ్డి గారు ఎల్.వి. ప్రసాద్ శాలువా కప్పి సత్కరించారు. కార్యక్రమంలో డి.సి.ఎం.ఎస్ చైర్మన్ వై. నాగేశ్వరరావు యాదవ్, బసప్ప, కురువ పెద్ద అమీన్, మల్లెల పుల్లారెడ్డి, విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

## స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్రా కార్యక్రమం

**కర్నూలు అర్బన్, నవంబర్ 15, ప్రభాతవార్త :** కల్లూరు మండలం, కే మార్కాపురం గ్రామంలో స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్రా కార్యక్రమంలో భాగంగా మండల ప్రజా పరిషత్ స్కూల్‌లో విద్యార్థులకు వ్యక్తిగత పరిశుభ్రత మరియు సమాజ పరిశుభ్రత పై ప్రాధాన్యత గురించి అవగాహన కార్యక్రమం నిర్వ



హించారు. కల్లూరు మండల ప్రజా పరిషత్ అధికారి జి. నాగేశాచల రెడ్డి, డిప్యూటీ ఎంపీడీవో జి. నాగేష్, ఏపీ ఫైనాన్స్ అర్బన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ డి. రామాంజనేయులు హాజరయ్యారు. వారు పిల్లలకు స్వచ్ఛతపై పాటించాల్సిన విధి విధానాలు, పరిశుభ్రమైన పాఠశాల-పరిసరాల ప్రాముఖ్యతను వివరించారు. కార్యక్రమంలో ఎంపీపీ స్కూల్ హెడ్ మాస్టర్, ఐసిడిఎస్ అంగన్వాడీ సిబ్బంది, సచివాలయ పంచాయతీ కార్యదర్శి, ఉద్యోగులు పాల్గొన్నారు.

## తుఫాన్ వల్ల నష్టపోయిన వరి రైతులను ఆదుకోవాలి

**కొత్తపల్లె, నవంబరు 15, ప్రభాతవార్త:**



కొత్తపల్లి మండలంలో దాదాపు 2 వేల ఎకరాల్లో సాగుచేసిన వరి పంట మెంథా తుఫాన్‌వల్ల నష్టపోయిన వరి రైతులను ఆదుకోవాలని ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి సోమన్న, జిల్లా సమితి సభ్యులు ఏ సుబ్బారెడ్డి, మండల సిపిఐ కార్యదర్శి కేతన్ వెంకటశివుడులు డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రమైన కొత్తపల్లిలో ఏర్పాటుచేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ వ్యవసాయ అధికారులు పరిశీలన చేసి నష్టాన్ని ప్రభుత్వానికి అందచేయాలన్నారు. దళారుల చేతిలో మోసపోకుండా ప్రభుత్వం వారు మొక జొన్నతో పాటు వరి పంటకు మద్దతు ధర ప్రకటించి రైతులను ఆదుకోవాలన్నారు. రైతులకు గిట్టుబాటు ధర కల్పించడంలో నిర్లక్ష్యం వహిస్తే ఎమ్మార్వో కార్యాలయం ముట్టడిస్తామని హెచ్చరించారు. అనంతరం కొత్తపల్లి మండల రైతుసంఘం నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఏపీ రైతు సంఘం మండల కార్యదర్శిగా వెంకటేశ్వరుడు, అధ్యక్షుడిగా గూడెం చిన్న ఏసేపు, సహాయ కార ్యదర్శిగా శివలింగం , శివగోవిందు, ఆంజనేయులు, అయ్యస్వామి, శివన్న, ఏడుగురిని కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు.

## పరిసరాల శుభ్రత - పౌరుల బాధ్యత

**కర్నూలు విద ్య, నవంబరు 15, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం మరియు ఉన్నత విద్య డైరెక్టర్ కార్యాలయ సూచనల మేరకు ప్రతినెల మూడవ శనివారం నిర్వహించే స్వర్ణంధ్ర, స్వచ్ఛాంధ్ర కార్యక్రమం నిర్వహించారు. ఈనెల థీమ్ వ్యక్తిగత మరియు పరిసరాల పరిశు భ్రతకు అనుగుణంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల అవరణలో ప్రిన్సిపాల్ డా.ఎం



ఇందిరాశాంతి ఆధ్వర్యంలో ఎన్‌సిసి, ఎన్ఎస్ఎస్ విభాగాల నేతృత్వంలో విద్యార్థులు, అధ్యాపకులు కళాశాల పరిసరాలను శుభ్రపరిచారు. కళాశాల మైదానంలో మొక్కలు నాటారు. ఈసందర ్భంగా ప్రిన్సిపాల్ డా.ఎం ఇందిరాశాంతి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ప్రకృతి పరిరక్షణ, పరిశుభ్రత పట్ల అవగాహన కలిగి ఉండాలన్నారు. ఆరోగ్యకరమైన జీవన విధానమే ఇటువంటి కార్యక్రమాల ఉద్దేశ్యమన్నారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ హేమంత్, సత్యనారాయణ, ఎన్ఎస్ఎస్ అధికారులు సోమశేఖర్, డా.రోషన్న, డా.ఫక్రున్నిసా బేగం, అకాడమిక్ కో ఆర్డినేటర్ వెంకటస్వామి, అధ్యాపకులు డా. నాగన్న, డా.మాదన్న, డా.సిప్పి ఐజాక్, డా.వింధ్య, వాసినీ దేవి, రాము దాసరి, డా.ఉమర్, జి శ్రీనివాస్, మెహర్ జహాన్, నాగరత్న, నాగేశ్వర్‌రావు పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రతతోనే సంపూర్ణ ఆరోగ్యం

**మంత్రాలయం, నవంబరు 15, ప్రభాతవార్త;** పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని ఎంపీడీఓ నూర్జహాన్ అన్నారు. శనివారం స్వచ్ఛాంధ్ర స్వచ్ఛ దీవాన్ కార్యక్రమంలో భాగంగా ఎస్ఎంకేపీ పాఠశాల విద్యార్థులతో కలిసి పరిసరాల పరిశుభ్రతపై ర్యాలీ నిర్వహిరచారు. ఈ సందర్భంగా



ఎంపీడీఓ మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం స్వచ్ఛంధ్ర స్వచ్ఛ దీవాన్ కార్యక్రమం నిర్వహిస్తుందని తెలిపారు. ప్రతిఒక్కరూ పరిసరాల పరిశుభ్రతను పాటించాలని సూచించారు. పారిశుద్ధ్యం వల్ల విష జ్వరాలు ప్రబలే అవకాశం ఉందన్నారు. చెత్తను రోడ్లపై వేయకుండా చెత్త సేకరణ బండిలో వేయాలని సూచించారు. ప్రతిఒక్కరూ పరిశుభ్రతను పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం రామాంజనేయులు,కవిరాజు, జగదీష్, పంచాయతీ కార్యదర్శి సునీత, విద్యార్థులు పాల్గొన్నారు.

## టీడీపీతోనే గ్రామాల అభివృద్ది సాధ్యం

**గోనెగండ్ల, నవంబరు 15, ప్రభాతవార్త :** టీడీపీతోనే గ్రామాల అభివృద్ది సాధ్యం అని రాష్ట్ర కురువ కార్పొరేషన్ డైరెక్టర్ రామకృష్ణ,మాజీ ఎంపీపీ హనుమంతు,ఎమ్మిగనూరు మార్కెట్ యార్డు డైరెక్టర్ ప్రభాకర్‌నాయుడు అన్నారు. శనివారం గాజులదిన్నె గ్రామంలో రూ.95లక్షలతో చేపడుతున్న సీసీరోడ్డు, డ్రైనేజి పనులను వారు పరిశీలించారు. పనులు నాణ్యతతో చేయాలని కాంట్రాక్టర్‌కు సూచి ంచారు. పీఆర్ఏఈ శివశంకర్, హరికృష్ణ, గాజులదిన్నె ప్రాజెక్టు మత్స్యకార్మిక సంఘం అధ్యక్షుడు రంగస్వామి, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.



## పుస్తక పఠనంతో విజ్ఞానం అలవడుతుంది

**దేవనకొండ, నవంబరు15, ప్రభాతవార్త;** పుస్తక పఠనంతో విజ్ఞానం అలవడుతుందని డిప్యూటీ ఎంపీడీఓ గోపాల్, గ్రంథాలయ సహాయకులు శ్రీనివాసులు పేర్కొన్నారు. దేవనకొండలోని గ్రంథాలయంలో 58వ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా రెండోరోజు శనివారం పుస్తక ప్రదర్శన



కార్యక్రమం నిర్వహించారు. డిప్యూటీ ఎంపీడీఓ గోపాల్, పంచాయతీ కార్యదర్శి మహమ్మద్‌రఫీ, గ్రంథాలయ సహాయకులు శ్రీనివాసులు పాఠశాల విద్యార్థులతో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రంథాలయాలు విజ్ఞాన బాండాగారాలని, గ్రంథాలయాల్లో లభించే పుస్తకాలను చదివి విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. గ్రంథాలయాల సేవలను ప్రతిఒక్కరూ వినియోగించుకోవాలని వారు కోరారు.

## గుండెపోటుతో ఉపాధ్యాయుడు మృతి

**అవుకు రూరల్, నవంబరు 15, ప్రభాతవార్త:** అవుకు పట్టణంలో గుండెపోటుతో ఉపాధ్యాయుడు మృతిచెందిన సంఘటన శనివారం చోటుచేసుకుంది. ఉపాధ్యాయుడు విజయ్ మృతి తీరనిలోటు అని అవుకు పట్టణ మదర్ మోడల్ పాఠశాల కరస్పాండెంట్ ముచ్చలపూరి శ్రీనివాసులు అన్నారు. విజయ్ గత 15 సంవత ్సరాలుగా తమ పాఠశాలలో సాంఘీకశాస్త్రం బోధిస్తు ఇటు ఉపాధ్యాయులతో అటు విద్యార్థులతో మంచి సంబంధాలుకలిగి ఉపాధ్యా యుడిగా ఉండే వారన్నారు. గత డిఎస్సీలో ప్రభుత్వ ఉద్యోగం సాధించి పాణ్యం గురుకుల పాఠశాలలో నెలక్రితం ఉద్యోగంలో చేరడం జరిగింది. ప్రభుత్వ ఉద్యోగం సాధించిన



ఆనందం పొందేలోపు ఆ ఆనందమంతా అడికాసిన వెన్నెలలాగ మృత్యురూపంలో తుడిచివేసిందని విచారణ వ్యక్తం చేశారు. గుండెపోటుతో మృతిచెందిన ఉపాధ్యాయుడు విజయ్ మృతదేహాన్ని చూసేందుకు విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులు భౌతికదేహాన్ని చూసి కన్నీటిపర్యంతం అయ్యారు.

## మిట్టసోమాపురంలో విగ్రహ ప్రతిష్టలు

**నందవరం, నవంబరు 15, ప్రభాతవార్త:** కార్తీకమాసం పురస్కరించుకొని మండల పరిధిలోని మిట్ట సోమాపురం గ్రామంలో తిథి దశమి శుక్రవారం మొదలుకొని శనివారం ఏకాదశి, ఆదివారం ద్వాదశి ఉదయం 9.30 నిమిషాలకు



శ్రీభైరవ, నందీశ్వర నాగదేవత నాబి శిలా విగ్రహాలను ప్రతిష్ట చేస్తున్నట్లు సంస్కృతి పురోహితులు శ్రీధర్‌స్వామి తెలిపారు. పురోహితులు, గ్రామపెద్దలు మాట్లాడుతూ ముందుగా శ్రీమహాగణపతి పూజ, పుణ్యావచనం, పంచాంగవ్య వేలనం, మాతృకలశం, రక్షణ బంధం, మహాయాగ మండప ప్రవేశం ఉత్సవమూర్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఏకాదశి రోజున స్వామివారి విగ్రహాలను గ్రామ పురవీధుల గుండా అంగరంగవైభవంగా మంగళవాయిద్యాలతో ఢమరుక నాదాలతో జైశ్రీరామ్ జైశ్రీరామ్ అంటూ నినాదాలతో విగ్రహాల ఊరేగింపు కార్య క్రమం చేపట్టారు. నేడు విగ్రహా ప్రతిష్ట మధ్యాహ్నభోజనం సాయంత్రం అఖండ భజన కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. గ్రామ హిందూ బంధువులు కలిసి మెలసి మూడు రోజుల పుణ్యకార్యాన్ని ఎలాంటి అటంకాలు లేకుండా చేశారు. కార్యక్రమంలో కర్నూలు అర్చక పురోహితులు రాఘవేంద్రరావు దినేష్ స్వామి పాల్గొన్నారు.

## బయోమెట్రిక్ అప్‌డేట్ కొరకు అధార్ క్యాంపులు

**పాములపాడు, నవంబరు 15, ప్రభాతవార్త:** విద్యార్థులు బయోమెట్రిక్ అప్‌డేట్ చేసుకునేందుకు అధార్ క్యాంపులు నిర్వహిస్తున్నట్లు ఎంపీడివో చంద్రశేఖర్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ ఈనెల 17 నుంచి 26వ తేది వరకు అధార్ క్యాంపులు నిర్వహించడం జరుగుతుందని 5 సంవత ్సరాల నుండి 15 సంవత ్సరాల విద్యార్థులు బయోమెట్రిక్ అప్‌డేట్ చేయించుకోవాలన్నారు. బయోమెట్రిక్ ద్వారానే విద్యారు ్థలకు అన్నిపథకాలు వర్తిస్థాయని తప ్పనిసరిగా అప్‌డేట్ చేసుకోవాలన్నారు. వీటితో ఆటు అడ్రసులు, సవరణలు కూడ ఎలాంటి రుసుం లేకుండా ఉచితంగా సేవలు పొందవచ్చున్నారు. 17, 18 తేదిల్లో పాములపాడు ఏపీ మోడల్‌సూ ్కల్, 19, 20 తేదిల్లో పాములపాడు జడ్పీహెచ్ హైస్కూల్, 21న జడ్పీహెచ్‌హైస్కూల్ తుమ్మలూరు, 22న జడ్పీహెచ్ హైస్కూల్ లింగాల, 24న జడ్పీహెచ్ హైస్కూల్ మిట్టకందాల, 25న జడ్మీహెచ్ హైస్కూల్ వానాల, 26 జడ్పీహెచ్ హైస్కూల్ వేంపెంట గ్రామాల్లో నిర్వహించడం జరుగుతుందని ఈ అధార్ క్యాంపును విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలనా ్నరు.

## మీ ఇంటిలాగే మీ వీదులను శుబ్రంగా ఉంచుకోండి

**కోవెలకుంట్ల, నవంబరు 15,ప్రభాతవార్త :**



ఇంటిని చూసి ఇల్లాలను చూస్తారనే సామెత మాదిరిగా మన గ్రామంలో వీదులను శుబ్రంగా ఉంచుకుంటే అబ్బోవీదులు చూడతరమా అంటారు అలా పేరు తెచ్చుకోవడానికి మీరు, మేము అందరము కలిసి స్వర్ణాంద్ర స్వచ్ఛ అంద్రా లో పాల్గొనాలని ఈఓ ప్రకాశ్‌నాయుడు పిలుపు నిచ్చారు. శనివారము స్వర్ణాంద్ర, స్వచ్ఛఅంద్రా కార్యాక్రమంలో బాగంగా కోవెలకుంట్ల మేజరు పంచాయితీలోనిఆ అర్టిసి బస్టాండు ఏరియా ఈఓ ప్రకాశ్ నాయుడు నేతృత్వంలో కార్యక్రమం నిర్వహించారు. ఇందులో యంపిడిఓ వరప్రసాదు, తహశీలుదారు పవన్‌కుమారరెడ్డి, వెలుగు ఎపిఎ చంద్రశేఖరు,, యస్ఐ మల్లికార్జునరెడ్డి ఇతర శాఖల అదికారులు పాల్గొన్నారు.

## రాష్ట్రం ప్రభుత్వం రైతులకు ఆదుకోవాలి

**గోనెగండ్ల, నవంబరు 15, ప్రభాతవార్త :** ఇటీవల కురిసిన తుఫాన్ కారణంగా పంటలు నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కో ఆర్డినేటర్ కాశీంవలి డిమాండ్ చేశారు.శనివారం గోనెగండ్లలోని తహశీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు.రైతులకు పరిహారం ఇవ్వాలని కోరుతూ తహశీల్దార్ కార్యాలయ రెవెన్యూ ఆఫీసర్‌కు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా కాశీంవలి మాట్లాడుతూ ఇటీవల కురిసిన వర్షాల కారణంగా పంటలకు తీవ్రంగా నష్టం కలిగిందన్నారు.అధికారుల సర్వేలు జరిపి నివేధిక తయారు చేసి నష్టం కలిగిన రైతులను గురి ్తంచి వారికి ఎకరంకు రూ.30వేలు పరిహారం అందజేయాలన్నారు.ఉల్లి,వేరుశనగ,పత్తి,మిరప,వరి పంటకు మద్దత్తు ధర లేక పోవడంతో రైతులు నష్టపోతున్నారని ఆవేధన వ్యక్తం చేశారు.గ్రామాలలో వలసలను నివారించాలని కోరారు.అనంతరం ప్రభుత్వం ఆసుపత్రిని సందర్శించారు.రోగులతో మాట్లాడారు.అలాగే రక్త పరీక్షలు చేసే సిబ్బందితో సమస్యలను అడిగి తెలుసుకున్నారు.30 పడకల ఆసుపత్రిని 6 పడకల ఆసుపత్రిగా మార్చడం ప్రభుత్వంకు తగదన్నారు. కాంగ్రెస్ పార్ ్టీ నాయకులు షబ్బీర్,గోనెగండ్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కాశింసాహెబ్,షాకిర్,నాయుడు,సోమప్ప,పాల్గొన్నారు.



## అత్యాధునిక వైద్యసేవలు ప్రజలకు చాలా అవసరం

**- ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి**

**ఆదోనిలీగల్, నవంబరు 15, ప్రభాతవార్త;**

ప్రస్తుత సమాజంలో ప్రజలకు వైద్యసేవలు ఎంతో అవసరమని, అందులో అత్యాధునిక పరికరాల చేత చికిత్సలు చాలా అవసరమని ఆదోని ఎమ్మెల్యే పార్థసారథి పేర్కొన్నారు. శనివారం ఆదోని పట్టణంలోని



ఎమ్మిగనూరు సర్కిల్ సమీపంలో పోలీస్ కంట్రోల్ రూం సమీపంలో వి.వి.స్కిన్ అండ్ హెయిర్ క్లీనిక్‌ను ఆయన ప్రారంభించి మాట్లాడారు. వివిధ రకాల వ్యాధులతో సతమతమవుతున్న ప్రస్తుత సమాజంలో ప్రజలకు వైద్యసేవలు చాలా అవసరమన్నారు. సకాలంలో వైద్యులను సంప్రదించి వివిధ వ్యాధుల నిమిత్తం వారివారి సంబంధిత వ్యాధుల క్లీనిక్‌లను సంప్రదించి చికిత్సలు పొందాలని సూచించారు. ఆరోగ్యమే మహాభాగ్యమన్న విషయాన్ని ఎమ్మెల్యే గుర్తు చేశారు. నిర్లక్ష్యంతో వ్యాధులను విస్మరించకూడదని పేర్కొన్నారు. ఎమ్మెల్సీ బీటీ నాయుడు మాట్లాడారు. వైద్యసేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి క్లీనిక్‌ను సంప్రదించి పూజలు నిర్వహించారు. రెండో ముంబైగా పేరొందిన ఆదోనిలో అభివృద్ధి అంతంత మాత్రమే ఉన్నా కూడా ప్రజలకు డాక్టర్ల సేవలు చాలా అవసరమన్నారు. ఆదోని అభివృద్ధికి తనవంతు కృషి ఎప్పటికీ ఉంటుందని ప్రజలు గ్రహించాలని ఆయన పేర్కొన్నారు.

## గుండెజబ్బు రోగి ప్రాణాలు కాపాడిన వైద్యుడు..

**వెల్దుర్తి, నవంబర్ 15, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన వెల్దుర్తి సిహెచ్‌సిలో శుక్రవారం రామాంజనేయులు అనే వ్యక్తి గుండె నొప్పితో బాధపడుతూ వైద్యశాలకు వచ్చాడు.ఆ సమయంలో విధుల్లో ఉన్న సిహెచ్‌సి వైద్యుడు డాక్టర్ ఏ.సోమశంకరవరప్రసాద్ వెంటనే స్పందిం చారు.ఆ రోగికి వైద్యపరీక్షలు చేసి గుండెపోటు ఉందని గుర్తించి వెంటనే రూ.45వేల రుపాయల ఇంజెక్షన్ వేసి అతని ప్రాణాలు కాపాడారు.దీంతో రామాంజనేయులు కుటుంబసభ్యులు ఆ వైద్యునికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.



## వెలుగోడులో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం

**వెలుగోడు,నవంబరు 15,ప్రభాతవార్త:** మండ కేంద్రంలో శనివారం ఎంపిడివో మధుసూధన్‌రెడ్డి ఆధ్వర్యంలో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం నిర్వహించారు. స్తానిక మండల పరిషత్ కార్యాలయం నుండి సచివాలయ సిబ్బంది, గ్రామ కార్యదర్శిలు, పారిశుధ్య కార్మికులు, స్వచ్ఛభారత్ కార్మికులతో



కలిసి ర్యాలీలు నిర్వహించి స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యాన్ని ఎంపిడివో ప్రజలకు వివరించారు. అదే విధంగా మంలంలోని వివిధ గ్రామాలలో గ్రామ కార్యదర్శిలు ర్యాలీ నిర్వహించి ప్రజలకు పరిసరాల శుభ్రతపై అవగాహన కల్పించారు.వెలుగోడు పంచాయితీ కార్యదర్శి నరేంద్ర పాల్గొన్నారు.

## వైభవంగా ధ్వజస్థంభ ప్రతిష్ట

**తుగ్గలి,నవంబరు 15,ప్రభాతవార్త:** మండల పరిధిలోని జొన ్నగిరి గ్రామంలో వెలసిన శ్రీరామలింగేశ్వరస్వామి దేవస్థానంలో నూతన శ్రీమహాగణపతి, పార్వతీదేవి, నవగ్రహాలు, నాగదేవత, ధ్వజసంభ ప్రతిషష్ట మమక్షత్సవం అత్యంత వైభవంగా ఆలయ ధర్మకర్త వేణుగోపాల్‌శెట్టి, గ్రామ పెద్దలు, జయరామిరెడ్డి ఆధ్వర్యంలో వైభవంగా



శనివారం జరిగింది. వేదమంత్రాలు, మేళ తాళాలతో గ్రామ పెద్దలంతా ఒక్కటై భక్తుల కోలాహాలం మధ్య ఎంతో వైభవంగా నిర్వహించారు. ఇంటి ఆడపడుచులు పుట్టింటి వారు ఇచ్చే చీర సారె పసుపు కుంకుమను అందుకునేందుకు రావడంతో గ్రామమంతా కోలాహాలంగ పండుగ వాతావరణం నెలకొంది. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామివారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు.

## పోరటాలకు సిద్ధం కావాలి..!

**ఆలూరు,నవంబరు 15,ప్రభాతవార్త:** నిత్యం మహిళలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం పోరటాలకు సిద్ధం కావాలని ఐద్వా జిల్లా అధ్యక్షురాలు శ్యామల పిలుపు నిచ్చారు.శనివారం స్తానిక జ్యోతిబసు భవనంలో రత్నమ్మ అధ్యక్షతన జరిగిన ఐద్వా మండల కమిటీ సమావేశంలో ఆమె



పాల్గొని మాట్లాడుతు రష్టంలో మైక్రోఫైనార్స్ వల్ల భాధజత మహిళలు అనేక మంది ఆత్మహాత్యలకు పాల్పడుతున్నారని, మైక్రో ఫైనాన్స్ పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహారిస్తుందనిఆమె తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మహిళలపై నిత్యం జరుగుతున్న అత్యాచారాలు, వరకట్నం వేధింపులు అరికట్టడంలో అధికారు నిర్లక్ష్యంగా వ్యవహారిస్తున్నారని, ఆడపిల్ల ఒంటరిగా వెళ్ళాలంటే భయపడే పరిస్థితి ఉందన్నారు. రాబోయే కాలంలో మహిళలు సమస్యల పరిష్కారం కోసం ఐకమత్యంగా ముందుకు వెళ్ళాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐద్వా మండల అధ్యక్ష కార్యదర్శిలు శేకున్‌బీ, బి.రాధమ్మ, మండల కమిటీ సభ్యులు విజయలక్ష్మి, గౌసియా పాల్గొన్నారు.

## స్వర్ణాంధ్ర స్వచ్ఛంధ్రలో ప్రతిఒక్కరు భాగస్వాములు అవ్వాలి

**కొత్తపల్లె, నవంబరు 15, ప్రభాతవార్త:** స్వర్ణాంధ్ర స్వచ్ఛంధ్రా కార ్యక్రమంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని స్పెషల్ అఫీసర్ మిద్దె పుల్లయ్య అన్నారు. ఆయన శనివారం మండల



కేంద్రమైన శివపురం గ్రామంలో పంచాయితీ కార్యదర్శి షేక్ అజ్మతున్నిసా అధ్యక్షతన గ్రామ సభ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ పరిశుభ్రతను వ్యక్తిగత బాధ్యతగా, సామాజిక కర్తవ్యంగా భావించి ప్రతిఒక్కరు తమ పరిసరాలను శుభ్రంగా ఉంచడంలో మందుండాలని సూచించారు. అనంతరం ఎంపీయూపి స్కూల్ వరకు ర్యాలీగా వెళ్లి విద్యార్థులకు వ్యక్తి ్గత పరిశుభ్రత గురించి అవగాహన కల్పించారు. సచివాలయ సిబ్బంది వెలుగు సిబ్బంది పాల్గొన్నారు.

## రాంకోలో గ్రైండర్ మృతి

**కొలిమిగుండ్ల, నవంబరు 15, ప్రభాతవార్త:** కొలిమిగుండ్ల మండల పరిధిలోని కల్వటాల గ్రామ సమీపాన ఉన్న రాంకో సిమెంటు ఫా ్యక్టరీ మెకానిక విభాగంలో గ్రైండర్‌గా పనిచేసే నాని గోపాల్ ఆచార్ (51) అనే వ్యక్తి ఉదయం ఫ్యాక్టరీలోని నీటి కొళాయి వద్ద నీళ్ల తాగుతుండగా అకస్మాత్తుగా గుండెపోటు వచ్చి కిందపడిపోగా ఫ్యాక్టరీ సిబ్బంది తాడిపత్రి ప్రభుత్వవైద్యశాలకు తరలించగా అప్పటికే వృతిచెందారని డాక్టర్లు తెలపగా మృతుని తమ్ముడు చందన్‌దాస్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసినట్లు సిఐ రమేష్ బాబు తెలిపారు.



## అడవి జంతువులను చంపిన కేసుల్లో ఇద్దరు అరెస్టు

**- ఎఫ్ఆర్వో ముర్తుజావలి**

**రుద్రవరం, నవంబరు 15, ప్రభాతవార్త:** అహోబిలం అటవీప్రాంతం సమీపంలో అడవి జంతువులకు కరెంటు పెట్టి చంపిన కేసులో ఇద్దరి నిందితులను అరెస్టు చేసినట్లు రేంజ్ అధికారి ముర్తుజా వలి తెలిపారు. శనివారం ఆయనమాట్లాడుతూ అహోబిలం గ్రామానికి చెందిన నలుగురు ముద్దాయిల్లో ఇద్దరు



పట్టుబడగా వారి వద్ద నుంచి జంతు కలేబరాన్ని స్వాధీనం చేసుకున్నామన్నారు. నిందితులు నాగేశ్వర్‌రెడ్డి, ఓబులేసు కోర్టులో హాజరుపరిచినట్లు ఆయన తెలిపారు. అడవి జంతువులను చంపిన వ్యక్తులతో పాటు వారి వద్ద నుండి ఆరు మంచుకత్తులు, అడవిపందుల కలేబరాన్ని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. స్వాధీనం చేసుకున్న కలేబరాన్ని పశుసంవర్ధకశాఖ అధికారి మనోరంజన్ ప్రతాప్‌చే పోస్టుమార్టం నిర్వహించి సమాచారం ఉన్నతాధికారులకు తెలిపి వారి అదేశాల మేరకు దహన కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. పారిపోయిన ముద్దాయిలను త్వరలో పట్టుకుంటామన్నారు. ఈకార్యక్రమంలో సెక్షన్ అఫీసర్‌లు మక్తర్ బాష, ఆర్ఐ రాణెమ్మ, ఎన్ శ్రీనివాసులురెడ్డి, రామకృష్ణ, ఎఫ్‌బివోలు నాగవుశేనయ్య, జేమ్స్ పాల్ ఉన్నారు.

# బాల్య వివాహాలు.. నిర్మూలించాలి

: పాఠశాలల్లో విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు..
: వరకట్న నిషేధ చట్టం అమలు బలోపేతంపై ప్రత్యేక దృష్టి



**కర్నూలు, నవంబర్ 15, ప్రభాతవార్త :** జిల్లాలో బాల్య వివాహాల నిర్మూలనకు మరింత గట్టిగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. శుక్రవారం కలెక్టరేట్‌లో జరిగిన సమావేశంలో ఆర్డీవోలు, పోలీస్ అధికారులు, ఐసీడీఎస్ అధికారులు, ఎన్జీవో ప్రతినిధులతో ఈ అంశంపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బాల్య వివాహాలపై విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాల్సిన అవసరం ఉన్నదని తెలిపారు. ఎడ్యుకేషన్, పోలీస్, స్త్రీశిశు సంక్షేమ శాఖలతో పాటు ఎన్జీవోలు కూడా చురుకుగా పనిచేయాలని సూచించారు. ఎనిమిదో తరగతి నుండి పదో తరగతి వరకు ఉన్న విద్యార్థులకు బాల్య వివాహాల దుష్పరిణామాలు, గుడ్ టచ్-బ్యాడ్ టచ్ వంటి ముఖ్యమైన అంశాలను ఉపాధ్యాయులు తప్పనిసరిగా వివరించాలని చెప్పారు. తల్లిదండ్రులకు కూడా బాల్య వివాహాలు చేసే ప్రమాదాలపై అవగాహన కల్పించాల్సిన అవసరాన్ని కలెక్టర్ ప్రత్యేకంగా సూచించారు. సచివాలయాల్లో మహిళా పోలీస్ ద్వారా గ్రామ స్థాయిలో సమాచారం సేకరించి, గ్రామ కమిటీలు వెంటనే ఫాలోఅప్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. వరకట్న నిషేధ చట్టం-1961 అమలు పై సమీక్షిస్తూ, కర్నూలు మహిళా పోలీస్ స్టేషన్, ఎమ్మిగనూరు, కర్నూలు తాలూకా పోలీస్ స్టేషన్లలో కేసులు ఎక్కువగా నమోదవుతున్నట్లు ఐసీడీఎస్ పీడీ వెల్లడించారు. వరకట్నం చట్టవిరుద్ధం అయినప్పటికీ కొన్ని ప్రాంతాల్లో ఇప్పటికీ కొనసాగుతున్న పరిస్థితిపై కలెక్టర్ ఆందోళన వ్యక్తం చేశారు. తల్లిదండ్రుల్లో ఆచరణాత్మక మార్పు రావలసిన అవసరం ఉందని అన్నారు. సమావేశంలో అడిషనల్ ఎస్పీ హుస్సేన్ పీరా, ఆర్డీవోలు అజయ్ కుమార్, సందీప్ కుమార్, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పత్తికొండ ఆర్డీవో భరత్ నాయక్, ఐసీడీఎస్ పీడీ విజయ,పాల్గొన్నారు.

# ఆలూరులో.. టిడిపి జోరు..!

: ప్రతి గ్రామంలో పార్టీ బలోపేతానికి వైకుంఠం సన్నాహాలు



**చిప్పగిరి, నవంబర్, 15, ప్రభాతవార్త :** ఆలూరు నియోజకవర్గం లో 30 సంవత్సరాల నుండి పలచనబడ్డ తెలుగుదేశం పార్టీ వైకుంఠం రాకతో ఆలూరులో జోరు అందుకుంటుందని టిడిపి పార్టీ శ్రేణులు పేర్కొంటున్నారు. కొందరు పార్టీ సీనియర్ నాయకులు శనివారం ప్రభాతవార్తతో మాట్లాడుతూ.. రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలుగుదేశం ఆలూరు వైపు ప్రత్యేక నిగా ఉంచి, పార్టీ పలచకాడానికి గల కారణాలను తెలుసుకొని పార్టీకి పూర్వయోగం కావాలంటే వైకుంఠం కుటుంబానికి ఆలూరు పగ్గాలు ఇవ్వాలని క్రీస్తు శేషులు దివంగత నేత మాజీ కే డి సి సి బ్యాంకు చైర్మన్ వైకుంఠం శ్రీరాములు కోడలు వైకుంఠం జ్యోతి కి ఆలూరు నియోజక వర్గం ఇన్చార్జి బాధ్యతలు అప్పగించారు. దీంతో ఆనాటి నుండి వైకుంఠం జ్యోతి గ్రామంలో పార్టీ శ్రేణులతో సమావేశమై చైతన్య పరుస్తూ, పార్టీకి ఆలూరులో పూర్వ వైభవం తేవడం కోసం తనముక్కలైంది. అయితే ఇంచార్జ్ వైకుంఠం జ్యోతి సహకారంతో టిడిపి రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి వైకుంఠం శివప్రసాద్ తండ్రి బాటలో తనయుడు అన్నచందంగా టిడిపి పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్నట్లు ఆ పార్టీ శ్రేణులు పేర్కొంటున్నారు. ఏది ఏమైనా టిడిపి పార్టీలో కష్టపడే వారికి నామినేట్ పదవులను కట్టబెడుతూ పార్టీని అతికొద్ది రోజులలోనే బలం చేకూర్చే విధంగా కట్టుదిట్టమైన చర్యలు వైకుంఠం దంపతులు తీసుకుంటున్నట్లు పార్టీ వర్గాలు హర్షం వ్యక్తం చేస్తున్నాయి. త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఆలూరు నియోజకవర్గం లో అన్ని మండలాల్లో తెలుగుదేశం పార్టీ స్థానాలను కైవసం చేసుకునే విధంగా రాజకీయాలు ఎత్తుకు పై ఎత్తు రాజకీయాల్లో వైకుంఠం నడిపిస్తున్నట్లు తెలుస్తుంది. కూటమి ప్రభుత్వం అధికారంలో ఉండగా నియోజకవర్గంలోని అధికారులను చైతన్యపరిచి సమస్యలు పరిష్కరించడంలో కూడా వైకుంఠం దంపతులు నిమగ్నమైనట్లు ఆయా గ్రామాల ప్రజల పేర్కొంటున్నారు. వైకుంఠం జ్యోతి శివప్రసాదులు ఆలూరు నియోజకవర్గం లో తెలుగుదేశం పార్టీ అభివృద్ధి కోసం కార్యకర్తల కోసం దగ్గరుండి వారికి పనులు చేస్తున్నట్లు టిడిపి కార్యకర్తలు పేర్కొంటున్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ స్థానాలు కవసం చేసుకుంటుందా, ఎవరెవరు బలం ఎంత అన్నది పాఠకులకు తెలియాలంటే వేచి చూడక తప్పదు.

## పబ్లిక్ ప్రాసిక్యూటర్స్ పోలీసుల మధ్య కోఆర్డినేషన్ అవరము



**నంద్యాల నవంబరు 15,ప్రభాతవార్తప్రతినిధి** పబ్లిక్ ప్రాసిక్యూటర్ పోలీసుల మధ్య కోఆర్డినేషన్ చాలా అవసరమని పోలీసు అధికారి అన్నారు. శనివారము జిల్లా యస్పి సునీల్ షేరాన్ ఆదేశాల మేరకు స్థానిక రామకృష్ణ పిజి కాలేజిలో కర్నూలు, నంద్యాల జిల్లా పబ్లిక్ ప్రాసిక్యూటర్స్ మరియు పోలీసు అధికారులతో రివ్యూ మీటింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంల డైరెక్టర్ అఫ్ ప్రాసిక్యూషన్ సి.సరళాదేవి అద్వర్యంలో నిర్వహించారు. ఈసందర్బముగాపబ్లిక్ ప్రాసిక్యూటర్స్ మాట్లా దుతూ క్రిమినల్ కేసుల్లో పోలీసు మరియు పబ్లిక్ ప్రాసిక్యూటర్స్‌ల మధ్య కోఆర్టినేషన్ ఉండాలన్నారు. ఒక వ్యక్తి నేరము చేసినప్పుడు సదరు వ్యక్తిని అరెస్టు చేసే సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలు మరియు కోర్టులో హాజరుపరచుటకు ముందు పోలీసు అధికారులు నిర్వహించవలసిన విదివిదానాలు గురించి వివరించారుదర్యప్తు అదికారి నేరము చేసిన వారికి శిక్ష పడేలా చర్యలు తీఉకోవడములో ముఖ్యపాత్ర పోషించాలని కేసుకు సంబందించి అన్ని అదారాలను సేకరించి కోర్టుకు సమర్పించాలని వివరించారు. ఈకార్యక్రమంలో డిప్యూటిడైరెక్టరు అఫ్ ప్రాసిక్యూషన్ సి.సరళాదేవి నంద్యాల సబ్‌డివిజన్ ఎయస్‌పి జావలి డోన్ డియస్‌పి శ్రీనివాసులు సీనియర్ అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీనివాసులు మహేశ్వరి అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ మోతీలాల్,స్పెషల్‌పబ్లిక్ ప్రాసిక్యూటర్ సివిశ్రీనివాసులు వైశ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వం అధికారంలో పూర్తిచేసిన 3లక్షల ఇళ్లనిర్మాణం

- ఎంఎల్‌ఏ గిత్త జయసూర్య



**పగిడ్యాల, నవంబరు 15, ప్రభాతవార్త :** రాష్ట్రవ్యాప్తంగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 17నెలల్లో 3లక్షల ఇళ్ల నిర్మాణం పూర్తిచేసి ఇళ్లలో గృహప్రవేశాల కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందనీ ఎంఎల్ఏ గిత్త జయసూర్య అన్నారు. శనివారం సాయంత్రం మండల కేంద్రమైన పగిడ్యాలలోని చెంచుకాలనీలో ధర్తీ అబ భగవాన్ బిర్సా ముండా 150వ జయంతి సందర్భంగా ప్రధానమంత్రి జన్మాన్ పథకం కింద 7మంది లబ్ధిదారులకు మంజూరుకాగా గృహనిర్మాణాలు పూర్తైన మండ్లా రంగస్వామి, మండ్లా మద్దమ్మల నూతన గృహాలను ఎంఎల్ఏ గిత్త జయసూర్య రిబ్బన్ కట్ చేసి గృహప్రవేశం చేయించారు. చెందుల కులదేవత చెంచులక్ష్మికి ఎంఎల్ఏ ప్రత్యేక పూజలుచేశారు. కుల, మతం రాజకీయాలకు తావుటేకుండా అర్హులందరికి సొంతింటి కల నెరవేర్చందుకు కూటమి ప్రభుత్వం పక్కాగృహాలను మంజూరు చేస్తుందనీ, ఇళ్లనిర్మాణాలు పూర్తికాగానే గృహప్రవేశాలు చేయించిన ఘనత కూటమి ప్రభుత్వానికి దక్కుతుందనీ ఎంఎల్ఏ గిత్త జయసూర్య అన్నారు. ఈ కార్యక్రమములో తహశీల్దార్ శివరాముడు, ఎంఈఓ-1 పి.సుభాన్, ఎంఈఓ -2,యర్రం మురళీమోహన్‌రెడ్డి, హౌసింగ్ ఈఈ కృష్ణారెడ్డి, డీఈ నాగరాజు, ఎఈ అనిల్, వర్క్ ఇన్‌స్పెక్టర్‌ప్రవీణ్, డిఈఓ భూషణం, ఏపిఓ మద్దిలేటి, సింగిల్ విండో అధ్యక్షుడు బొగ్గుల దామోదరరెడ్డి, టిడిపి నాయకులు పుల్యాల వాసురెడ్డి, ఒగిలి శ్రీనివాసులు, పాండు, బాబురావు, సత్తిరెడ్డి, విటిడిఏ అధ్యక్షులు మండ్లా సుంకన్న, ఉపాధ్యక్షురాలు అరుణకుమారి, విటిడిఏ నాయకులు మండ్లా గోవిందు, మండ్లా ఓబులేసు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు. మిడుతూరు ఎస్ఐ ఓబులేసు సిబ్బంది బందో బస్తు నిర్వహించారు.

## సతీష్ పార్థివదేహానికి పూలమాలలు వేసి నివాళీలు



**పత్తికొండ, నవంబరు 15,ప్రభాతవార్త:** ఈ నెల 14వ తేదీన దారుణ హత్యకు గురైన సతీష్ పార్థివదేహానికి పత్తికొండ ఎమ్మెల్యే కేఈ శ్యామ్‌కుమార్ పూలమాలలు వేసి ఘనంగా నివాళీలుల అర్పించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతు పత్తికొండ ఒడిలో పుట్టి పెరిగిన ఒక నిజాయితీ గల ఆఫీసర్‌ను పత్తికొండ కోల్పోయిందన్నారు, సతీష్ మరణించిన తీరును ఆ వీడియో చూస్తే తెలుస్తోందని అది ఆత్మహత్య లేక హత్యా అని ఎలాంటి విచారణ జరగలేదని కానీ నిన్నటి రోజు వైయస్సార్సీపి అధికారిక ఫేస్‌బుక్ ద్వారా సతీష్ ది ఆత్మహత్య అని చావును రాజకీయం చేయడం మీకే చెల్లిందన్నారు,మరి ఇంతలా దిగజారుడు రాజకీయం, పేదరికంలో పుట్టి కష్టపడి చదివి ఒక మంచి పోలీసు ఆఫీసర్‌గా పేరు తెచ్చుకున్నాడని, పరకామణి చోరీ కేసులో సిబిసిఐడి ముందు తన స్టేట్ ఇస్తే వైసిపి పెద్ద నాయకుల పేర్లు బయటికి వస్తాయని విచారణకు వెళ్తున్న సతీష్‌ను దారుణంగా హత్య చేశారన్నారు, దీనిని ప్రజలు గమనించాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా వైసిపి శవ రాజకీయాలు చేస్తుందో రాష్ట్ర ప్రజలందరికి తెలుసు, సతీష్ కుటుంబానికి కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని అన్ని సహకరిస్తామన్నారు.

# అంగన్వాడీ కేంద్రాల్లో పోషకాహారంపై.. ప్రత్యేక దృష్టి

: చిన్నారులు వయసు, ఎత్తుకు తగ్గ బరువు సాధించేలా చర్యలు..
: తల్లులకు ఇంటి వద్దే ఆరోగ్య అవగాహన ..
: అంగన్వాడీల్లో కిచెన్ గార్డెన్స్ తప్పనిసరి..



**కర్నూలు, నవంబర్ 15, ప్రభాతవార్త :** అంగన్వాడీ కేంద్రాల్లో ఉన్న చిన్నారులకు ఎలాంటి పోషక లోపాలు లేకుండా మంచి పోషకాహారం అందించాల్సిందిగా కలెక్టర్ డా.ఏ.సిరి సిడిపిఓలను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ నుంచి మహిళా-శిశు సంక్షేమంపై అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. కలెక్టరు మాట్లాడుతూ వెనుకబడిన కర్నూలు జిల్లాలో అంగన్వాడీ కేంద్రాలను సమర్థవంతంగా నడపడం ఎంతో కీలకమని చెప్పారు. ఉదయం 9 గంటలకు కేంద్రాలు ప్రారంభం కావాలని, పిల్లలందరూ హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పిల్లలు ఎత్తు, వయస్సుకు తగ్గ బరువు సాధించేందుకు నిరంతరం మానిటరింగ్ చేయాలని, ఏవైనా సమస్యలు ఉన్నప్పుడు వెంటనే వైద్య సేవలు అందించాలని సూచించారు. తల్లులకు ఇళ్లకే వెళ్లి శిశు ఆరోగ్యం, పరిశుభ్రత, పోషకాహారంపై అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. పోషక లోపం ఉన్న పిల్లల తల్లులతో వాట్సాప్ గ్రూపులు ఏర్పాటు చేసి, సంబంధిత విద్యా వీడియోలు పంచుతూ అవగాహన పెంచాలని సూచించారు. అంగన్వాడీ కేంద్రాలపై సూపర్వైజర్లు మరియు సిడిపిఓలు ఆకస్మిక తనిఖీలు చేయాలని, స్టాక్ రిజిస్టర్‌లు సక్రమంగా నిర్వహించాల్సిందిగా హెచ్చరించారు. శిథిల భవనాల్లో పిల్లలను ఉంచరాదని, అవసరమైతే అద్దె భవనాల్లోకి మారాలని కలెక్టర్ స్పష్టం చేశారు. స్థలం ఉన్న కేంద్రాల్లో కిచెన్ గార్డెన్స్ ఏర్పాటు చేసి, పిల్లల కోసం ఉపయోగించే కూరగాయలు, ఆకుకూరలు స్వీయ ఉత్పత్తిగా పండించాలని సూచించారు. ప్రీస్కూల్ ఎడ్యుకేషన్ నాణ్యత పెంపుపై దృష్టి పెట్టాలని, ఇందుకు అవసరమైన వీడియోలను టీవీల్లో ప్రదర్శించాలని ఆదేశించారు. గర్భిణీ మహిళలకు అందే టేక్‌హోమ్ రేషన్‌లోని 11 ఐటమ్స్‌ను తప్పకుండా, రెండు రోజుల్లోపు పంపిణీ చేయాలని కలెక్టర్ చెప్పారు. ఈ సమావేశంలో ఐసిడిఎస్ పీడీ విజయ, సిడిపిఓలు, సూపర్వైజర్లు పాల్గొన్నారు.

## శాంతి అసుపత్రిలో డాక్టర్ల.. అద్భుత సాహసకార్యం

: హోల్, కోత కుట్టు లేకుండాబ్రెయిన్ స్ట్రోక్ వ్యక్తిని కాపాడిన డాక్టర్లు



**నంద్యాల, నవంబరు 15,ప్రభాతవార్తప్రతినిధి :** మొదడుకు సంబందించిన అపరేషన్ అంటే హోల్, కోత, కుట్టు లాంటివి సహజము అలాంటివ ఇవమి లేకుండా ఇటీవల మద్రాసు రాష్ట్రంలో చేస్తున్నారే ప్రచారము మాత్రమే కాని అలాంటి అపరేషన్ మన నంద్యాలలో శాంతి రామ్ అసుపత్రి చేసి మేము ఎవరికి తక్కువ కాము అనే నిరూపించుకున్నారని అసుపత్రి డైరెక్టరుమిద్దె రఘురామ్ అన్నారు. ఈసాహస కార్యం చేసిన డాక్టర్లు అబినందినీయులని శాంతి రామ్ అసుపత్రి డైరెక్టర్లు మిద్దెరఘురామ్ అన్నారు. అయన తెలిపిన పూర్తి వివరాలోకి వెల్లితే నంద్యాల శాంతి రామ్ అసుపత్రిలో 63 సంవత్సరాలు వ్యక్తి మొదడుకు సంబందించిన వ్యాదిలో ప్రాణాపాయ స్థితిలో అసుపత్రిక రావడము జరిగింది. దీనితో అసుపత్రిలో డాక్టర్లు నవీన్‌కుమారు, శివరాంరెడ్డి పర్యవేక్షణలో అద్బుతము సృష్టించారు. ఈత 63 సంవత్సరాల వయస్సున్న వ్యక్తి బ్రెయిన్ అన్యూరిజం(మొదడులోని రక్తనాళం ఉబ్బి పగలడము) కారణంగా తీవ్రమైన రక్తస్రావంతో ప్రాణాపాయ స్థితిలో అసుపత్రిలోని ఎమర్జెన్సీ క వచ్చారు. ఇలాంటికేసుల్లో ప్రతినిమిసహు అమూల్యమైనది వెంటనే డాక్టరున్ల స్పందించి హస్పిటల్ ఇంటరెవ్వన్షనల్ రెడియాలజిస్ట్ డాక్టరు నవీన్‌కుమారుగోగా ,న్యూరోసర్జన్ విబాగాదిపతి శివరామిరెడ్డి నేతృత్వంలో ని బృందం పరిస్థితిని సమీక్షించింది. సాదారణంగ ఇలాంటి సందర్భాల్లో ఓపన్ బ్రెయిన్ సర్జరీ (పుర్రెనుతెరచి) చేస్తారు. ఇది అత్యంతక్లిష్టమైనది మరిము రోగి కోలుకోడానికి ఎక్కువ సమయం పడుతుంది. కాని వైద్యబృందం అత్యాదినిక ఎండోవాస్క్యులర్ కాయిల్ ఎంబోలైజేషన్ పద్దతిని ఎంచుకుంది ఈవిదానములో ఎటువంటి కోత లేకుండా కేవలము తొడ బాగం నుంచి రక్తనాళం ద్వారా ఒక ప్రత్యేకమైన గొట్టాని (కెథెటర్) పంపి మొదడులో పగిలిని రక్తనాళం వద్దకు చేరుస్తారుఅక్కడ ప్లాటినం కాయిల్స్ వేసి రక్తస్రావాన్ని తక్షణమే అదుపులోకి తెచ్చారరు. రోగి కొదింద రోజుల్లో నే పూర్తిగా కోలుకున్నారని శాంతిరామ్ అసుపత్రి డైరెక్టర్లు రఘురామ్ చెప్పారు. ప్రజలకు ఉన్నతస్థాయి వైద్యము అందించడమే మా లక్ష్యం యాజమాణ్యం ఈ అద్బుత విజయము అందించిన డాక్టర్లను అబినందించారు. ఇలాంటి అపరేషన్‌లె హైదరాబాద్ బెంగుళూరు చెన్నై వంటి మహానగారల్లో మాత్రమేచేస్తాని అయన చెప్పారు. అత్యంత సంక్లిష్టమైన న్యూరో చికిత్సలను ఇప్పుడు 24:7శాంతిరామ్ సూపర్ స్పెషాల్టి హాస్పటల్ అందుబాటులోకి తేవడము మా అశయం .దానికి ఈ విజయవంతమైన సర్జరీయే నిదర్శణము అత్యత్తమైన వైద్యులు అదునిక సాంకేతిక పరికరాలు మా బలం అని రఘురామ్ అన్నారు,

**అద్భుత సృష్టి కర్తల మాటాల్లో :** డాక్టర్లు నవీన్‌కుమారుగోడా, డాక్టరు శివరామిరెడ్డిలు మాట్లాడుతూ ఇంటి వంటి సంక్లిష్టమైన న్యూరో వాస్క్యులర్ ఎమర్జెన్సీలకు నిపుణులైన ఇంటర్వెన్షనల్ రెడియాలజిస్ట్ న్యూరో సర్జన్ న్యూరో ఫిజియాన్ల సమన్వయం చాలా అవసరము మా హాస్పటల్ లో ఈ బృందము 24:7అందుబాటులో ఉండటము వల్లనే ఇది సాద్యము అయిందన్నారు. బ్రెయిన్ స్టోక్ అన్యూరిజం వంటి సమస్యలకు సమయం కోల్పకుండా మా హాస్పటల్‌కు వస్తే అదునాతన చికిత్స ద్వారా ప్రాణాలను కాపాడవచ్చుఅనే భరోసా ఇచ్చారు. ప్రజల కోసం బ్రెయిన్ అన్యూరిజం లక్షణాలను విస్మరించవద్దు మొదడులోని రక్తనాళం ఉబ్బిఇ అకస్మాత్తుగా పగలడాన్నే అన్యూరిజం రక్తస్రావం అంటారు ఇది అత్యంత ప్రమాదకరమైనది

**వాంతులు వికారం :** మెడ బిగుసుకు పోవడము కళ్లు మసకబారడము లేదా డబుల్ విజన్ అకస్మాత్తుగా స్పృహ కోల్పోవడము పై లక్షణాలు దేనిలోనైనా కనిపిస్తే అది బ్రెయిన్ స్టోక్ లేదా అన్యూరిజం కావచ్చు ఒక్క క్షణం కూడా అలశ్యం చేయకుండా వెంటనే ఇంటర్నేషనల్ న్యూరాలజీ న్యూరో సర్జన్ మరియు 24:7 క్యాథల్యాబ్ సదుపాయాలున్న సూపర్ స్పెషాల్టి హాస్పటల్ తరలించాలని అద్బుతముసృష్టించిన డాక్టర్లు నవీన్‌కుమారుగోడా, శివరామిరెడ్డిలు కోరారు.

# పదవతరగతిలో ఉత్తీర్ణతశాతం పెంచాలి : డిఈవో



**నందవరం, నవంబరు 15, ప్రభాతవార్తః** ప్రభుత్వ పాఠశాలల్లో పదవ తరగతి విద్యార్థుల ఉత్తీర్ణత శాతాన్ని గత ప్రభుత్వం కంటే ఈప్రభుత్వం పెంచాలని జిల్లా విద్యాశాఖాధికారి శా మ్యూల్ పాల్ అన్నారు. శనివారం మండల పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులు ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. విద్యార్థులకు అందిస్తున్న డొక్కాసీతమ్మ భోజనాన్ని తనిఖీచేసి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు తమ అందిస్తున్న మెనులో ఎలాంటి ఇబ్బందులు లేవని తెలపగా మధ్యాహ్నభోజనంపై ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. కలెక్టర్ ఆదేశాల మేరకు పదవతరగతి విద్యార్థులకు సాయంత్రం స్టడీ అవర్స్‌లో స్నాక్స్ అందజేస్తామని వెనకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టిపెట్టి ఉత్తీర్ణతశాతం పెంచాలన్నారు. పాఠశాలకు ఉపాధ్యాయుల కొరత తీవ్రంగా ఉన్నందున మండలంలోని అర్హత గల ఉపాధ్యాయులను పనిసర్దుబాటు కింద నియమించాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామకృష్ణమరాజు, ఉపాధ్యాయ బృందం వినతిపత్రం అందజేశారు. అర్హతగల ఎస్‌జిటిలను నియమించమని ఎంఈవో-1కు అదేశాలు ఇస్తామని డిఈఓ పేర్కొన్నారు. ఈకార్య క్రమంలో ఉపాధ్యాయులు చంద్రశేఖర్, శేఖరప్ప, బసవరాజు, ఎల్లప్ప, నరసన్న, వీరుపాక్షి, వెంకటేశ్వర్లు, మద్దయ్య, రాజశేఖర్, ధర్మన్న, రామకృష్ణ, పరమేష్, లక్ష్మీకళ, కేశవయ్య, రాజేష్, హనుమంతరావు, రాజు, సాగర్, ఉశేని, కోటేశ్వరాచారి, ఉమాపతి, సూరజ్, రాఘవేంద్ర, శాంతలలు పాల్గొన్నారు.

## పార పట్టిన కృష్ణమ్మ ..

: స్వచ్ఛత వైపు గ్రామాల పయనం
: గ్రామ సమస్యలన్నీ పరిష్కారం వైపు..



**ఆదోని, నవంబర్ 15 ప్రభాతవార్త :** గ్రామాలను పరిశుభ్రంగా తీర్చిదిద్దడం తన ప్రధాన లక్ష్యమని టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, ఆదోని టిడిపి మాజీ ఇంచార్జి గుడిసె ఆది కృష్ణమ్మ వెల్లడించారు. స్వచ్ఛ భారత్-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం భాగంగా శనివారం కుప్పగల్లు గ్రామంలో ఆమె పర్యటించారు. ముందుగా తిమ్మప్ప స్వామి దర్శనం అనంతరం మూడు సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న కళ్యాణమండపం నిర్మాణాన్ని కృష్ణమ్మ పరిశీలించారు. "గ్రామానికి అత్యంత అవసరమైన నిర్మాణం ఇది. త్వరలోనే ఎంపీ బస్తీపాటి నాగరాజుతో మాట్లాడి నిధుల సమీకరణకు చర్యలు తీసుకుంటాను" అని ఆమె హామీ ఇచ్చారు. తదుపరి అంగన్వాడీ పరిసరాల్లో పేరుకుపోయిన చెత్తను జెసిబి, ట్రాక్టర్ సాయంతో కృష్ణమ్మ సేవా సైన్యం వాలంటీర్లతో కలిసి తొలగించారు. శుభ్రపరిచే సమయంలో ఒక్కసారిగా పాము బయటకు రావడంతో గ్రామస్తుల్లో కాసేపు భయాందోళన నెలకొంది. అంగన్వాడీ టీచర్ ప్రభావతి మాట్లాడుతూ, చాలాకాలంగా పాముల బెడదతో ఇబ్బంది పడుతున్నాం. ఎన్నిసార్లు అధికారులకు చెప్పినా స్పందన లేదు. ఇప్పుడు మీరు స్వయంగా వచ్చి శుభ్రపరిచినందుకు గ్రామం అంతా సంతోషిస్తోంది" అని చెప్పింది. గ్రామ వీధుల్లో నిల్వ నీరు ఉన్న ప్రదేశాలను కృష్ణమ్మ స్వయంగా పర్యవేక్షిస్తూ డ్రైనేజీలను చదును చేయించారు. ప్రభుత్వ పాఠశాల వద్ద చెత్తాచెదారాన్ని పూర్తిగా తొలగించి, పాఠశాలను సందర్శించి మధ్యాహ్న భోజన పథకం నాణ్యతను ఆమె పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడుతూ "భోజనం బాగుందా?" అని తెలుసుకున్నారు. తదుపరి గ్రామంలో నిర్మాణ దశలో ఆగిపోయిన సచివాలయం-రైతు భరోసా కేంద్రంను కూడా ఆమె పరిశీలించారు. "ఈ పనిని వెంటనే పూర్తిచేయడం అత్యవసరం. నిర్మాణం నిలిచిపోయిన కారణాలను ఎమ్మెల్యే పార్థసారథి గారికి వివరించి, త్వరలో పనులు మళ్లీ ప్రారంభమయ్యేలా కృషి చేస్తాను" అని తెలిపారు. అలాగే తిమ్మప్ప ఇంటి ప్రాంతంలో 100 మీటర్ల మేర పేరుకుపోయిన మురుగు నీటి సమస్యను గ్రామస్థులు వివరించగా, అక్కడ సిసి రోడ్డు నిర్మాణానికి త్వరితగతిన చర్యలు తీసుకుంటానని కృష్ణమ్మ భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నాగిరెడ్డి, టిడిపి యువనాయకులు మేకడోణ హనుమంతు, సూరి, తిక్క స్వామి, అంజి, రమేష్, లక్ష్మన్న, వెంకటేష్, రవి, తిరుమల, సురేష్ తదితరులు పాల్గొన్నారు. అంగన్వాడీ టీచర్లు ప్రభావతి, ప్రవల్లిక, సచివాలయ సిబ్బంది, ఆశ వర్కర్లు రమాదేవి కూడా పాల్గొన్నారు.

## మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణతో పేదలకు భారం

- మాజీ ఎమ్మెల్యే



**చాగలమర్రి, నవంబరు 15, ప్రభాతవార్తః** వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో అప్పటి ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి తీసుకవచ్చిన మెడికల్ కళాశాలలను కూటమి ప్రభుత్వం ప్రైవేటీకరణ చేయాలనుకోవడం పేదలకు పెనుభారంగా మారుతుందని మాజీ ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి పేర్కొన్నారు. శనివారం స్థానిక చాగలమర్రి పట్టణంలోని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర మైనార్టీ సెల్ కార్యదర్శి షేక్ బాబులాల్, మండల కన్వీనర్ కుమార్‌రెడ్డి ఆద్వర్యంలో గంగుల బిజేంద్రారెడ్డి కోటి సంతకాల కార్యక్రమం నిర్వహించారు. అనంతరం రచ్చబండ కార్యక్రమంలో ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించారు. ఈసందర్భంగా ఆయనమాట్లాడుతూ పేద ప్రజలకు ఉచిత వైద్యం అందించాలనే లక్ష్యంతో వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వ మెడికల్ కళాశాలలను తీసుకురావడం జరిగిందన్నారు. ఇప్పుడున్న కూటమి ప్రభుత్వం ప్రవేటీకరణ అలోచన చేయడం దురదృష్టకరమన్నారు. కోటీ సంతకాల సేకరణ చేపట్టి ప్రైవేటీకరణను అపేందుకు ప్రయత్నిస్తున్నామనా న్నరు. ఈకార్యక్రమంలో జిల్లా బేస్‌బాల్ సంఘం అధ్యక్షుడు ప్రముఖ వ్యాపారవేత్త, చక్రం సంస్థల అధినేత ముల్లా షబ్బీర్ అహమ్మద్, మండల ఉపాధ్యక్షుడు ముల్లా రఫీ, వైసీపీ మండల యూత్ అధ్యక్షుడు పెయింటర్ షరీఫ్, ఎంపిటిసి లక్ష్మీరెడ్డి, మైనార్టీ జిల్లా అధ్యక్షుడు షబ్బీర్, ఖాదర్ బాష, ఫయాజ్, సర్పంచ్‌లు బాలీశ్వర్‌రెడ్డి, దస్తగిరిరెడ్డి, ప్రతాప్‌రెడ్డి, టోపి బాష, నాయకులు బాలబుచ్చి, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## వన్యప్రాణి అడవి పందిని వేటాడిన కేసులో ముద్దాయిలు అరెస్ట్



**నంద్యాల నవంబర్ 26 ప్రభాతవార్త ప్రతినిధి** ఈర్నపాడు గ్రామ సమీపములో కె.సి. కెనాల్ దగ్గర అడవి పందిని వేటాడిన కేసునందు పారిపోతున్న ముద్దాయిలను పట్టుకున్న అటవీశాఖ అధికారులు ఈర్నపాడు గ్రామానికి చెందిన 1) కల్లూరి వెంకట రమణ తండ్రి వెంకటేశ్వర్లు, ఈర్నపాడు గ్రామము, 2) కల్లూరి శ్రీనివాసులు తండ్రి వెంకటేశ్వర్లు ఈర్నపాడు గ్రామము, 3) కలడి ఈశ్వరయ్య తండ్రి రాముడు, ఈర్నపాడు గ్రామము ముద్దాయిలను అరెస్టు చేయడంజరిగింది. ఇందుమూలంగా ప్రజలందరికి తెలియయునది ఏమనగా వన్యప్రాణులను వేటాడిన, వాటి మాంసమును కొనడం మరియు అమ్మడం చేసిన అటవీ వన్యప్రాణి చట్టము 1972 ప్రకారం నేరమని వన్యప్రాణులను వేటాడిన వారికి 7 సంవత్సరాలు జైలు శిక్ష మరియు జరిమానా విధించబడును, కావున ప్రజలందరూ వన్యప్రాణుల ను వేటాడకుండా సంరక్షించాలని అటవీశాఖ అధికారులుజెడ్.నాసర్,బండి ఆత్మకూరు ఫారెస్ట్ రేంజ్ అధికారి హెచ్చరించారు. వన్యప్రాణులను వేటాడిన వారి సమాచారంను ఇచ్చినచో వారికి తగిన పారితోషికం ఇచ్చి వారి వివరములు గోప్యంగా ఉంచబడును వివరాలను 9885509574 నంబరుకు తెలియజేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమం నందు జి.రామకృష్ణ ఎఫ్ఎస్ఓ గడిగుండం సెక్షన్,వై.నాగేంద్రయ్య,ఎఫ్ఎస్ఓ మొబైల్ పార్టీ నంద్యాల మరియు బి.పరమేశ్వరి ఎఫ్బిఓ, ప్రేమ బీటు వారు పాల్గొనడమైనది.

## స్వర్ణాంధ్ర - స్వచ్ఛ్ ఆంధ్ర కర్నూలు జి జి హెచ్ లో..

: అవగాహన కల్పించిన వైద్య బృందం

**కర్నూల్ హాస్పిటల్ నవంబర్ 15 ప్రభాతవార్త :** కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో స్వర్ణాంధ్ర - స్వచ్ఛ్ ఆంధ్ర కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఆసుపత్రి అడిషనల్ డీఎంఈ సూపరింటెండెంట్ డా. కె. వెంకటేశ్వర్లు వైద్యులు, వైద్య సిబ్బందితో కలిసి స్వచ్ఛతపై ప్రతిజ్ఞ చేశారు. అనంతరం ఆసుపత్రి ఆవరణలో ర్యాలీ కూడా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా పెయిన్ బ్లాక్ వద్ద చెట్ల నాట కార్యక్రమం జరిగింది. ఒక్కో వ్యక్తి ఒక చెట్టు నాటితే భవిష్యత్ తరాలకు పరిశుభ్రమైన వాతావరణం లభిస్తుందని డా. వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. వృక్షారోపణ ఒకకార్యక్రమం మాత్రమే కాకుండా భవిష్యత్ ఆరోగ్యానికి పెట్టుబడి అనిఅన్నారు. ఈ కార్యక్రమంలో సి ఎస్ ఆర్ ఎమ్ ఓ, డా. పద్మజ, డా. వెంకటరమణ, అడ్మినిస్ట్రేటర్ సింధు సుబ్రహ్మణ్యం, అసోసియేట్ ప్రొఫెసర్ డా. శివబాల, అసిస్టెంట్ ప్రొఫెసర్ డా. కిరణ్ కుమార్, నర్సింగ్ సూపరిండెంట్ సావిత్రిబాయి, నర్సింగ్ సిబ్బంది, శానిటేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

